నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
సోమవారం 6 నవంబర్ 2023 : పేజీలు 11

## సార్వత్రిక ఎన్నికలలో బాబు అధికారంలోకి రావాలి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** రానున్న సార్వత్రిక ఎన్నికలలో బాబు అధికారంలోకి రావాలి, రాష్ట్ర భవిత మారాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గోపవరం పంచాయితీ ద్వారకా నగర్ నందు 5వరోజు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేసే సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్దపీట వేసిందని ముందస్తు మానిపెస్టోను మహిళలకు వివరించారు. తెలుగుదేశంపార్టీకి ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, స్థానిక నాయకులు మల్లెల భారత్ రెడ్డి, దొడియం సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, ఈశ్వరరెడ్డి, మార్తల సుబ్బారెడ్డి, ద్వారకనాథ రెడ్డి, కృష్ణయ్య యాదవ్, కృష్ణారెడ్డి, అంగడి శ్రీను, మాజీ మిలిటరీ మోహన్ రెడ్డి, ధనుంజయ ఆచారి, లక్ష్మమయ్య, దేశిరెడ్డి సునీల్, దేవిరెడ్డి వెంకటరామిరెడ్డి, రబ్బా నరేష్, ఇందిరా, సూరి, భగత్ సింగ్ కాలనీ శంకర్, పాపిరెడ్డి, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ, నంద్యాల ముకుందరెడ్డి, హరినాథరెడ్డి, మార్తల రఘునాథరెడ్డి, మాజీ కౌన్సిలర్ వెంకటరామిరెడ్డి, వద్ది బాలుడు, మాజీ సర్పంచ్ అర్కటవేముల కృష్ణారెడ్డి, చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాలు లేక రైతు కంట కన్నీరు..!

**-దీపావళి, కార్తీక మాసం వర్షాలపై రైతుల ఆశలు**
**- బోరు బావుల్లో నీరు రాక రైతు కష్టాలు**
**- రైతు కన్నీరు పెట్టిస్తున్న వరుణుడు**
**- దువ్వూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి**
**- రైతుల ఆవేదన**

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ఖరీఫ్, రబీ సీజన్లో తగిన విధంగా వర్షాలు లేక పోవడంతో రైతుల కష్టాలు వర్ణనాతీతం. రైతులు పంటలు సాగు చేసి బోరుబావుల తో నీరు పారిస్తుండగా వర్షాలు సకాలంలో కురవకపో వడంతో ఆబోర్లు కూడా ఎండవేడిమికి తట్టుకోలేక నీరు అడుగంటి పోయింది. దీంతో బోర్లలో నీరు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీపావళి అమావాసకు,లేదా కార్తీక మాసంలో వర్షాలు సమృద్ధిగా పడతాయని రైతులు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే మండలంలో చాలాచోట్ల బోరు బావుల్లో నీరురాక ఎండిపోయాయని, అలాగే పంటలు ఎండుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**రైతు కంట నీరు తప్ప మరో మార్గం లేదు.**

మండలంలో ఎండవేడికి పంటపొలాలన్ని ఎండు మోహం వేస్తున్నాయి. కారణం వర్షం జాడ లేక దువ్వూరు మండలంలోని 23 గ్రామ పంచాయతీలో పంట పొలాలు చాలా చోట్ల ఎండుముఖం పట్టాయి. గత మూడు, నాలుగు నెలల క్రితం మండలం లో వర్షాలు కురిసినందున ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటపొలాలు వరి, కేపీ ఉల్లి ,పెద్దబళ్లారి ఉల్లి, పసుపు,మిరప,అరటి, వంటి పంటలు సాగు చేశారు. అలాగే రబీ సీజన్లో రైతన్నలు పంటలు వేస్తే వర్షం జాడ లేక పొలాలల్ని ఎండుముఖం పట్టాయి. మరికొందరు వర్షాలు రాకపో వడంతో ఇప్పటికీ కేసీ కెనాల్ ఆయకట్టు కింద చాలా మంది పంట

మిగతా 2లో

ఎండుతున్న జొన్నపంట



### అనుమతుల పేరుతో జోరుగా సాగుతున్న

# ఇసుక అక్రమ రవాణా

**-హిటాచి, ట్రిప్పర్లతో రాత్రి వేళలో ఇసుక తరలింపు**
**-చూసి చూడనట్టు సంబంధిత అధికారులు**
**-కలెక్టర్ అనుమతితోనే ఇసుక తరలింపు**
**-తమకేం తెలియదు అంటున్న వీరబల్లి తహసిల్దార్**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లి మండలంలో వీరబల్లి బెనిష మామిడికాయలు ఎంత ఫేమస్సో అదేవిధంగా మండలంలోని ఇసుక కూడా అందరికీ అంతా పేరుపొందినది అన్నమాట కాబట్టి ఈ ఇసుక పై చాలా ఉంది నాయకులు కన్నేసి ఇసుకనే అక్రమ దందాగా పెట్టుకున్నారు. ఇసుక మండలంలో గత 12 రోజుల నుంచి రాయచోటికి హిటాచిల సహకారం తో టిప్పర్లకు ఎత్తుకొని తరలిస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. అసలే వర్షాలు పడక భూగర్భ జలాలు అడుగంటిపోయి తమకు సాగుకే కాకుండా తాగడానికి కూడా నీరు లేకుండా పోతాయేమో అన్న సందిగ్ధంలో మాండవ్య నది పరివాహ ప్రాంతంలోని రైతులు ప్రజలు పోతున్నారు. మండలంలో ఇంటి అవసరాలకు ఏదైనా ఒక ట్రిప్పు ఇ సుక అవసరమైతే రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగినప్పటికి అనుమతి ఇచేదిలేదని నిక్కచ్చిగా తేల్చి చెబు తున్న రెవెన్యూ అధికారులకు మండలంలోని సోమవరం పంచాయతీ పప్పుకుంటవద్ద గడికోటలో రాత్రి పూట హిటాచి పెట్టి టిప్పరులతో మాండవ్య నదిలో ఇసుక ఎత్తుతుంటే సంబంధిత అధికారులకు

మిగతా 2లో





అర్ధరాత్రి గడికోటలోని మాండవ్య నదిలో టిప్పర్‌కు ఇసుక నింపుతున్న హిటాచి

### మహిళా పాడి రైతుల విజయ గాథ

# జగనన్న.. పాల విప్లవం

**-ప్రతిరోజు జిల్లాలో 65 వేల లీటర్ల సేకరణ**
**-అమూల్ రాకతో పాడి రైతులకు భారీగా ఆదాయం**
**-2020 నవంబరులో 250 లీటర్లతో ప్రారంభం**
**-ప్రస్తుతం 13 మండలాల్లోని 450 గ్రామాల్లో సేకరిస్తున్న వైనం**
**-అమూల్ రాకతో పాడి రైతుల ముఖాల్లో వెలుగులు**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లాలో పాల విప్లవం కొనసాగుతోంది. జిల్లాలోని పల్లెల్లో పాడి వెలిగిపోతోంది. ఒకప్రక్క వ్యవసాయం, మరోప్రక్క పాడి పరిశ్రమతో ఆర్థికంగా పురోగతి వైపు పయనిస్తున్నారు. ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుండడంతో సత్ఫలితాలు వస్తున్నాయి. గతంలో ప్రైవేటు డైయిరీల మూలంగా అంతంత మాత్రంగానే పాలకు సొమ్ములు వచ్చే పరిస్థితి నుంచి గణనీయమైన మార్పు కనిపిస్తోంది. అందులోనూ రాష్ట్ర స్థాయిలో క్వాలిటీలో ఇక్కడి పాలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులను మెరుగైన స్థితిలో చూడాలన్న సంకల్పంతో 2020 డిసెంబరు 20 నుంచి అమూల్ సంస్థతో ఒప్పందం చేసుకుని పాల కొనుగోలుకు ముందుకు రావడంతో గ్రామాల్లో రైతుల పరిస్థితులు మారిపోయా యి. ఒకప్పుడు లీటరు పాలు రూ. 25-35 ధర కనిపిస్తుండగా... ఇప్పుడు రూ. 70-90 వరకు లభిస్తోంది. అంతేకాకుండా చాలా మంది పాడి వైపు అడుగులు వేయడంతో 2020లో 250 లీటర్లతో ప్రారంభమైన పాల సేకరణ నేడు ఒక రోజుకు 65 వేల లీటర్ల సేకరణ అంటే రికార్డు స్థాయిలో నమోదవుతోంది.




**450 గ్రామాల్లో పాల సేకరణ**

అన్నమయ్య జిల్లాలో తొలుత ప్రారంభించిన సమయంలో కేవలం 1327 లీటర్లతో ప్రారంభమై తర్వాత క్రమక్ర మంగా పెరుగుతూ వస్తున్నాయి. తొలుత 20-50 గ్రామాలు, తర్వాత 100, ఇలా అంచెలంచెలుగా గ్రామాల సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 450 గ్రామాల్లో విస్తృతంగా పాల సేకరణ సాగుతోంది. జిల్లాలో పాలవిప్లవం దినదినాభి వృద్ధి చెందుతోంది. ఆయా గ్రామాలలో ఉదయం, సాయంత్రం పాలను రైతు భరోసా కేంద్రాల వద్దనున్న ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్‌లో సేకరించి అక్కడి నుంచి బీఎంసీలకు పంపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధకశాఖ ద్వారా పాడి రైతులకు సంబంధించి అవగాహన సదస్సులతోపాటు ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలను నిర్వహిస్తూ వస్తోంది. అంతేకాకుండా సబ్సిడీపై బ్యాంకుల ద్వారా ఆవులు, పశు వులను అందించింది.

**ప్రతిరోజు 65 వేల లీటర్ల పాల సేకరణ**

అన్నమయ్య జిల్లా పాల సేకరణలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తోంది. ప్రతిరోజు 250 లీటర్లతో ప్రారంభమైన పాల సేకరణ ప్రస్తుతం 65 వేల లీటర్లకు చేరుకుంది. గతంలో పాల సేకరణ ఎంతమాత్రం జరిగేది కాదు. 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం

మిగతా 2లో



## ప్రమాదాలు నివారణ కోసం బారికేడ్లు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారి పల్లి మండలం మంగంపేటలోని ఏపీ ఎండీసీ గనుల ప్రాంతంలో కడప టు తిరుపతి జాతీయ రహదారిలో ప్రమాదాలు జరగకుండా బారికేడ్లును ఏర్పాటు చేశారు. రైల్వే కోడూరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోడ్డుపై బారికేడ్లును ఏర్పాటు చేశారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాలు నివారణ కొరకు జాగ్రత్తలు పాటించాలని, ఆయన డ్రైవర్లకు, ముఖ్యంగా బైక్ దారులుకు సూచిస్తారు.

## పోలింగ్ స్టేషన్ సెంటర్ నందు ఓటర్ల లిస్టు పరిశీలన



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్.రవి అన్న ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ సెంటర్ల నందు ఓటర్ లిస్టులను పరిశీలిస్తున్న రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి క్లస్టర్ ఇంచార్జ్ షేక్.మహబూబ్ భాషా,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్.ఖాసీం వల్లి సత్రం స్కూల్,గర్ల్స్ కాలేజ్, ఎస్.సి హాస్టల్ సెంటర్లో ఏర్పాటు చేసిన 83,85,86,87,89,90,91,92 ల బుతుల ఓటర్ లిస్టులలో డబుల్ ఎంట్రీ మరియు చనిపోయిన వారి ఓట్లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణలో తహసీల్దార్



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలో అన్ని పోలింగ్ బూతులలో బి ఎల్ వో లు4తేదీ 5వ తేదీ రెండు రోజులను ఎలక్షన్ కమిషన్ స్పెషల్ క్యాంపులు ప్రవేశపెట్టమని ఆదేశాలు జారీ చేయడంతో చిట్వేలి మండల తాసిల్దార్ శిరీష ఉదయం నుండి పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. కచ్చితంగా ప్రతి బిఎల్ఓ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో కచ్చితంగా ఉండాలని ఎవరైనా ప్రజలు వచ్చినప్పుడు వారికి ఓటర్ లిస్టు లో పేరు ఉందో లేదో చెక్ చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని ఇప్పటికి కూడా ఓటు హక్కు లేకపోతే సంబంధిత బిఎల్వోకి ఫారం సిక్స్ ఇచ్చినట్లయితే ఓటు హక్కును పొందుతారని ఆమె తెలియజేశారు. అలాగే ఏఎస్ఓ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కూడా కూడా మండలంలో పోలింగ్ కేంద్రాలపర్యవేక్షణలో ఉన్నారని రెవెన్యూ సిబ్బంది మొత్తం కూడా ఎలక్షన్ వర్క్ లో ఎలాంటి అభ్యంతరాలు రాణి విధంగా పనిచేస్తున్నారని దానికి చిట్వేలి మండల తాసిల్దార్ శిరీష క్రిందిస్థాయి సిబ్బంది పని చేయించడంలో సఫలీకృతులు అవుతున్నారని ప్రజలు అనుకుంటున్నారు. 18 సంవత్సరాలు నిండినప్రతి ఒక్కరూ ఓటు ఉండాలని ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని అందరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు వేసుకునే విధంగా ఉండాలని అలాంటి పరిస్థితులు ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ దామోదర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శేషం రాజు సీనియర్ అసిస్టెంట్ రామసుబ్బారెడ్డి ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ మౌలా, విఎల్‌వోలు భాస్కర్, శ్రీరాములు సుధాకర్ ,వెంకటరమణ,వీఆర్ఏలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**వీరపునాయుని పల్లి మేజర్ న్యూస్:** వీరపునాయుని పల్లి మండలం అంకిరెడ్డి పల్లి గ్రామం లో ఎర్రగుంట్ల వైఎస్ఆర్సీపీ కో-ఆప్షన్ సభ్యుడు దాసరి సూర్యనారాయణ రెడ్డి, 8వార్డు కౌన్సిలర్ దాసరి లక్ష్మిదేవమ్మ కుమారుడు సంతోష్ కుమార్‌రెడ్డి అమృతరెడ్డిల మళ్లీ పెళ్ళివేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె.సుధీర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మూలె.హర్షవర్ధన్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు



## వర్షాలు లేక రైతు కంట కన్నీరు..!

**(మొదటి పేజీ తరువాయి)**వేసుకోలేదు ,వర్షం వచ్చే ఆ పదునుకు శనగ పంట వేస్తే తర్వాత చలి, మంచుకు పంట పండుతుందని రైతులు ఆశ .మండలంలో ఎక్కువ గ్రామాలలో బోరుబావులు గత పది రోజులు ముందుగా బోరు బావుల్లో మూడు ఇంచి నీరు వస్తుండగా, ప్రస్తుతం ఒక ఇంచి మాత్రమే నీరు వస్తున్నాయని, కొన్ని బోరు బావులు పూర్తిగా నీరు రాక ఎండిపోయాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. బోరు బావులు కింద వరి పంట సాగుచేసిన పంటకు వర్షాలు రాకపోవడంతో వరి పంటకు విపరీతంగా తెగుళ్లు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పాలకులు,నాయకులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకపోయి దువ్వూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతన్నల కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే దువ్వూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, పంట



నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ఇన్పూట్ సబ్సిడీ, పంటల బీమా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని మండల రైతులు కోరుతున్నారు. ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు పంపి రైతులను తక్షణమే ఆదుకోవాలని రైతులు, రైతు సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఇసుక అక్రమ రవాణా

**(మొదటి పేజీ తరువాయి)**కాన రాలేదా అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. మండలంలో ఇప్పటికే పలు ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య వస్తుందని రైతులకు నదీ పరివా ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంట పోయి తమ ఫోటోలో కూడా నీరు లేకుండా పోతున్నాయని దీనికి తోడు ఉన్న ఇసుకను ఎత్తివేస్తే తమ పరిస్థితి ఎంటి అంటూ మండలంలోని రైతులు ప్రజలు తీవ్ర ఆవేదనతో వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వందలాది చెప్పులు కలెక్టర్ అనుమతి పేరుతో గడికోట నుంచి ట్రిప్పర్లతో రాయచోటికి తరలించడం జరిగిందని గడిగోడ గ్రామ ప్రజలు చెబుతున్నారు అనుమతి ఉంటే పగలు తోలుకోవచ్చు కదా రాత్రిపూట ఎందుకు చూడాలి అంతేకాకుండా రాయచోటిలో కూడా మాండవ్యనది ఉన్నది అని తమ ప్రాంతంలోనే ఎందుకు ఇసుకను అక్రమంగా తీసుకెళ్లాల్సి వస్తుందని మండల ప్రజలు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇలాగే ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే తమ ప్రాంతంలో సాగునీరే సమస్య కాకుండా తాగునీటి సమస్య కూడా నెలకొంటుందని సంబంధం అదికారులు వెంటనే చొరవ తీసుకుని ఇసుక ను అక్రమంగా తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలతోపాటు ముఖ్యంగా గడికోట గ్రామ ప్రజలు రైతులు కోరుతున్నారు.

**వీరబల్లి తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి వివరణ..** మండలం నుంచి మాండవ్య నది లో పలుచోట్ల హిటాచి పెట్టి టిప్పర్ల ద్వారా రాయచోటి కి ఇసుకను తీసుకొని తరలిస్తున్నారు అన్న విషయాన్ని సూర్య బ్యూరో మేజర్ న్యూస్ వీరబల్లి తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డిని వివరణ కోరగా తాము ఎవరికి అనుమతి ఇవ్వలేదని కలెక్టర్ అనుమతితోనే వారు రాయచోటికి వీరభద్ర స్వామి ఆలయ గదుల నిర్మాణం కొరకు ఇసుకను తీసుకెలుతున్నట్లు వివరణ ఇచ్చారు.

**ఇసుక అక్రమ రవాణాను ఆపాలి..**
**వీఆర్డీఎస్ చైర్మన్ సురేంద్ర రెడ్డి**

వీరబల్లి మండలంలో గత కొంత కాలంగా తరలిస్తున్న ఇసుక అక్రమాలను సంబంధిత అధికారులు ఆపాలని లేనట్లయితే భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు ప్రజలు చాలా ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయి. అసలే మారుమూల మండలము. నది పరివాహ ప్రాంతంలోని పొలాలలో పంటలను వేసుకొని జీవనాధారం సాగిస్తున్నారు. ఇక ఉన్న ఇసుకను కూడా నదిలో తరలించారు అంటే సాగునీటితో పాటు తాగు నీటికి ఇబ్బంది పడాల్సిన అవసరం వస్తుంది. కావున సంబంధిత అధికారులు గమనించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సిన బాధ్యత ఎంతైనా లేకపోలేదు.

## జగనన్న.. పాల విప్లవం

**(మొదటి పేజీ తరువాయి)** అధికారంలోకి వచ్చిన తర్వాత పాడి రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో గణనీయమైన మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. నేడు ఊహించని స్థాయిలో పాల ఉత్పత్తి జిల్లాలో జరుగుతోంది. సుమారు 13 వేల మందికి పైగా పాడి రైతులు పాలు పోసేందుకు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

**అమూల్ రాకతో పాడి రైతులకు మహార్దశ..**

ఒకప్పుడు పాడి రైతులకు సంబంధించి ప్రైవేటు డైయిరీల ద్వారా పాల సేకరణ జరిగేది. నాణ్యమైన పాలకు సరైన ధర నిర్ణయించడంలో ప్రైవేటు డైరీలదే రాజ్యం. దీంతో పాడి రైతులకు పెద్దగా ఆదాయం వచ్చేది కాదు. 2020 డిసెంబరులో రాష్ట్ర ప్రభుత్వం అమూల్ సంస్థతో ఒప్పందం చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా పాల సేకరణకు శ్రీకారం చుట్టడంతో పాడి రైతులకు మహార్దశ పట్టింది. ఆవులు, గేదెలకు సంబంధించి తీసుకొచ్చిన పాలలో వెన్నె శాతాన్ని బట్టి ధరను అందిస్తారు. గతంలో రూ. 25%--%40 వరకు లభించేది. అయితే అమూల్ సంస్థ వచ్చిన తర్వాత ఎప్పటికప్పుడు పాల ధరను పెంచుకుంటూ పోవడంతో... ప్రస్తుతం రైతులకు ఆవుపాలకు ఒక లీటరుకు రూ.40 నుంచి 50, గేదె పాలకు సంబంధించి రూ. 60 నుంచి రూ. 90 వరకు లీటరుపై ఆదాయం లభిస్తోంది.

**పాడి రైతులకు దసరా బోనస్..**

అన్నమయ్య జిల్లాలో పాడి రైతులకు సంబంధించి ప్రభుత్వం దసరా బోనస్‌ను అందించింది. గరిష్టంగా 180 రోజులపాటు పాలు పోసిన 4037 మంది రైతులకు రూ.65 లక్షల బోనస్‌ను ప్రకటించింది. పాడి రైతులకు ఈ బోనస్‌ను దసరా పండుగ సందర్భంగా అందించడంపై రైతులు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**రాష్ట్రంలోనే నెంబర్ వన్**

అన్నమయ్య జిల్లా పాలసేకరణలో రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. 26 జిల్లాల కంటే కూడా మన అన్నమయ్య జిల్లాలోనే అత్యధిక పాల సేకరణ జరుగుతోంది. ప్రతిరోజు సుమారు 65 వేల లీటర్ల చొప్పున పాలను సేకరిస్తూ రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా కొనసాగుతున్నాం. ఎక్కడికక్కడ రైతులకు సంబంధించి ఎప్పటికప్పుడు అమూల్ సంస్థ ద్వారా మంచి ధరను అందించడంతోపాటు ప్రభుత్వం కూడా పాడి రైతులను అన్ని విధాల ప్రోత్సహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్ల బీఎంసీల నిర్మాణాలు పూర్తయితే ఇంకా పెద్ద ఎత్తున పాల సేకరణ పెరగనుంది.



**గిరీష పి.ఎస్, జిల్లా కలెక్టర్, రాయచోటి,**
**అన్నమయ్య జిల్లా**

## పాలకు గిట్టుబాటు ధర..

అమూల్ డైరీ పెట్టడంతో నాలాంటి పాలు పోసే రైతులకు ఎంతో మేలు జరిగింది. గతంలో ప్రైవేట్ డైరీలకు పోసే వాళ్ళము. వారు లీటరుకు రూ. 30 చొప్పున ఇచ్చేవారు. ఆ డబ్బులు కూడా మాకు చేతికి ఇచ్చేవారు. ఇప్పుడు అమూల్ డైరీలో మేము ఎంత పాలు పోస్తామో మాకు ఎంత బిల్లు వస్తుందో ఆ లెక్కన పది రోజులకు వివరాలు తెలుపడంతోపాటు బిల్లు మొత్తం బ్యాంకు ఖాతాకు జమ అవుతోంది. నెలకు మూడు బిల్లులకు సంబంధించి మా అకౌంటుకి మొత్తం జమ చేస్తారు. ఒక్క రూపాయి కూడా తేడా రాదు. ఈ డైయిరీకి పోయడం వల్ల మేము ఆర్థికంగా ఎంతో బాగుపడ్డాము.

**నిర్మల, కమ్మవారిపల్లె,**
**రామసముద్రం మండలం, అన్నమయ్య జిల్లా**

## ఓటరు జాబితా లోపభూయిష్టం

**- మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఓటర్ జాబితా అంతా లోపభూయిష్టంగా ఉందని మదనపల్లి మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు షాజహాన్ బాషా ఆరోపించారు. మదనపల్లి పట్టణం ఎన్వీఆర్ లేఔట్ నందు పి.ఆంజనేయులు అఇంటిలో 40 పైగా ఓట్లను ఓటర్ జాబితాలో ఉన్నట్లు గుర్తించిన షాజహాన్ బాషా అక్కడికి చేరుకుని ఇంటి యజమానులతో మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గతంలో కూడా 400 ఓట్లు ఉన్నట్లు మేము గుర్తించామమని,ఎన్నోసార్లు సచివాలయ సిబ్బంది,ఎన్నికల కమిషనర్ కూడా తెలియజేశామన్నారు.ఇప్పుడు 40 ఓట్లు ఉన్నట్లు చూపిస్తున్నాయన్నారు.సాంకేతికంగా పరిజ్ఞానం పెరిగినప్పటికీ,ఇంకా అనేక తప్పులు దొర్లడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఈ ఓట్లను తొలగించి,వారికున్న ఓట్లను చూపించాలన్నారు. అదేవిధంగా రెండు రోజులపాటు ఓటరు జాబితాలో లోటుపాట్లను సరి చేసేందుకు ఎన్నికల కమిషన్ స్పెషల్ డ్రైవ్ ను ఏర్పాటు చేసిందన్నారు. బీఎల్ఓలు, సంబంధిత అధికారులు ఇప్పటికైనా ఓటర్ జాబితా లోటుపాట్లను సరిచేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు బాలస్వామి,నాగూర్ వలి, షంషీర్, గిరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులపై సేవాగుణాన్ని కలిగుండాలి

**వేంపల్లె మేజర్ న్యూస్:** సమాజంలోని మానసిక వికలాంగులైన దివ్యాంగులపై ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని కలిగుండాలని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని విశ్రాంత మండల విద్యాశాఖాధికారి ఆర్. రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మనవరాలు ద్రితిసాయి కేశఖండన సందర్భంగా లింగాల సమీపంలో ఉన్న దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమానికి చేయూత అందించారు. దాదాపు 6 నెలలకు సరిపడా వంట సరుకులకు రూ. 90 వేలు నగదును ఆశ్రమ నిర్వాహకుడు కె.జనార్ధన్ రెడ్డికి అందజేశారు. భవిష్యత్తులో కూడా అదేతరహగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమ దాతృత్వం చాటుకుని, మానసిక వికలాంగులకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి వెంకట రమణమ్మ, కుమారుడు డాక్టర్ హరికిరణ్ రెడ్డి, కోడలు డాక్టర్ అరుణ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షులు బిఎస్ రమణారెడ్డి(ఉషాకిరణ్), ఆశ్రమ సహాయకులు కొండారెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



## పార్టీకి అత్యుత్తమ సేవలు అందిస్తాం

### -జిల్లా కార్యదర్శి రామసుబ్బయ్య

**రాజుపాళెం మేజర్ న్యూస్:** తమకు అందించిన పదవి ద్వారా భారతీయ జనతా పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లి మంచి సేవలు అందిస్తామని బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి గంజికుంట రామసుబ్బయ్య రాజుపాళెం మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులు ముల్లఅస్మద్ అన్నారు .పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈ పదవికి ఎంపిక చేసిన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వంగలశశిభూషణ్ రెడ్డి ఆ పార్టీ జిల్లా జనరల్ కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు వి. జబీవుల్లా కు కృతజ్ఞతలు తెలిపారు ఆదివారం కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు పార్టీ నాయకులు కార్యకర్తల సహకారంతో బిజెపి పార్టీ మరింత అభివృద్ధి చెందేందుకు పాటుపడతామన్నారు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లారన్నారు బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తామన్నారు అన్ని గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేసే విధంగా పార్టీ అభివృద్ధికి పాటుపడతామన్నారు రాజుపాళెం మండలం బిజెపి అధ్యక్షులుగా ఉన్న కాలంలో రామసుబ్బయ్య అందించిన సేవలకు గుర్తుగా జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు



## శిథిలావస్థలో టీటీడీ కల్యాణ మండపం

### -పట్టించుకోని టిటిడి అధికారులు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం శిథిలావస్థకు చేరుకుంది దీనిపై టిటిడి అధికారులు ఏమాత్రం మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేశారు ఈ కళ్యాణ మండపంలో పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది అని ప్రజలు అంటున్నారు కానీ ప్రైవేటు కల్యాణ మండపాలకు వెళితే అక్కడ భారీగా ధరలు ఉండడంతో పెళ్లిళ్లు చేసుకోలేక చాలా అవస్థలు పడుతున్నారు నియోజకవర్గ పరిధిలో ఉన్న టిటిడి కళ్యాణ మండపాన్ని మరమ్మతులు చేసే దానికి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు ప్రైవేటు కల్యాణ మండపాలలో ఒక్కొక్క కళ్యాణమండపంకి 70000 80000 లక్ష రూపాయలు చెల్లించాలంటే పేద మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అదే టీటీడీ కల్యాణంలో ఉంటే అన్ని రకాల వసతులతో కలిగి ఉందని ఇక్కడైతే బాడుగ తక్కువ అని ప్రజలు కోరుకుంటున్నారు లోపల భాగంలో అన్ని వస్తువులు తుప్పు పట్టి పోతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా దారుణమని అంటున్నారు గతంలో ఈ కళ్యాణ మండపం లో అనేక పెళ్లిళ్లు జరిగి అన్ని వసతులతో ఉండేదని అధికారులు నిరసన దీనికి కారణమని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా టీటీడీ అధికారులు మరమ్మతులు చేపట్టి ఆ కళ్యాణమండపం ఉపయోగపడేలా చూడాలని కోరుతున్నారు.



## వృద్ధులకు పండ్లు పంపిణీ

**రామాపురం, మేజర్ న్యూస్:** వీరబల్లి మండలం పుత్తావాండ్లపల్లె కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సిరిగిరి శ్రీనివాసులు రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వీఆర్డీఎస్ ఆధ్వర్యంలో ఆసంస్థ ఛైర్మెన్ సురేంద్రా రెడ్డి రామాపురం మండలం బండపల్లె వద్ద ఉన్న ప్రేమాలయం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు సేవ చేయడం అనేది చాలా సంతృప్తిదాయకమని, వృద్ధుల పట్ల చిన్నచూపు చూడకుండా వారికి సేవ చేసినప్పుడే సమాజంలో సరైన గుర్తింపు, గౌరవం లభిస్తుందన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త సిరిగిరి శ్రీనివాసులు రెడ్డి ప్రజాసేవ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. గత 20 ఏళ్ల నుండి వీఆర్డీఎస్ సంస్థ ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రమేష్, చలమా రెడ్డి, ఆశ్రమం మేనేజరు దేవనాథరెడ్డి, కోఆర్డినేటర్ ఏ.వి.సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.




# పల్లెనిద్రతో సమస్యలు పరిస్కారం : ఎస్ఐ రామకృష్ణ

**నిమ్మనపల్లి మేజర్ న్యూస్ :**పల్లెనిద్ర కార్యక్రమంతో గ్రామంలోని సమస్యలు పరిష్కరించవచ్చునని నిమ్మనపల్లి ఎస్సై రామకృష్ణ తెలిపారు. శనివారం రాత్రి నిమ్మనపల్లి మండలంలోని గంగాపురంపల్లెల్లో ఎస్ఐ పల్లె నిద్రలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో ఎస్సై రామకృష్ణ సిబ్బంది గ్రామస్తులు, మహిళలు, యువకులతో నేరుగా కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్నటువంటి పలు సమస్యలపై వారి నుండి అడిగి విచారించుకున్నారు. ఇందులో భూమి సమస్య నాటు సారా సమస్య రోడ్లు సమస్య అధికంగా ఉన్నాయని వాటిని పోలీసులు సంస్కరించాలని ప్రజల విన్నవించుకున్నారు సమస్యలపై స్పందిస్తూ మీరు తెలిపిన సమస్యలపై స్పందిస్తానని వాటిపై పూర్తి ఆధారాలు అందజేయాలని తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు అనంతరం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ హెడ్ కానిస్టేబుల్ చక్రవర్తి కానిస్టేబుల్ శివ మహిళలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# తుమ్మకుండలో విద్యుత్ వైర్లతో ప్రాణ సంకటం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం తుమ్మ కొండ హరిజనవాడలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు ఉంది విద్యుత్ వైర్ల వల్ల తమ గ్రామంలో ప్రమాదం ఉందని అనేకసార్లు అధికారులు దృష్టికి తీసుకుపోయినప్పటికీ కాలయాపన చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు తమ మిద్దెలపైనే వైరు వెళుతూ ఉంటే వర్షాకాలంలో ఆ ఇంటిలో ఉండాలన్న భయాందోళన ఉందని చెట్ల మధ్యలో వైర్లు వేలాడుతున్న పట్టించుకునే వారే లేరని ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించడం లేదు వర్షాకాలంలో ఏ నిమిషం ఏ క్షణం ఏమి జరుగుతుందో విద్యుత్ వైర్ల తో ప్రజలు ప్రాణాలతో బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే తమ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తారని తుమ్మ కొండ గ్రామ ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు సంబంధిత అధికారిని వివరణ అడగగా తమ వైర్లు తీసిన తరువాత దాని కింద బిల్డింగ్ కట్టారని తెలియజేశారు ఏది ఏమైనప్పటికీ ప్రమాదం అంచులో ఆ ఇల్లు ఉండడం వాస్తవం దీనిపైన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.





## ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోండి

### -ఏపీ టూరిజం డైరెక్టర్

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో ఆదివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలింగ్ బూత్ సెంటర్లో కొత్త ఓటర్ లిస్ట్ లోని అందరి పేర్లను చెక్ చేసుకుంటూ, 19 సంవత్సరాల నిండిన వారికి ఓటును నమోదు చేస్తున్న, వైఎస్ఆర్సిపి ఏపీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర, ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 18 వయసు నిండిన వారందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ సుదర్శన్ రాజ్, సచివాలయం సెక్రటరీ జయలక్ష్మి , విఆర్ఓ సుజిని, వాలంటీర్లు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ కలహాలతో ఇద్దరు ఆత్మహత్యాయత్నం

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కుటుంబ కలహాలతో వేరు వేరు మండలాలకు చెందిన ఇద్దరు వాస్మోల్, విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆదివారం మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో చేరారు. ఇందుకు సంబంధించి బాధితుల కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. నిమ్మనపల్లి మండలం మాసి రెడ్డి గారి పల్లి పంచాయతీ గార బురుజుకు చెందిన మునస్వామి భార్య గంగాభవాని (28) ఇంట్లో గొడవపడి వా స్మాల్ పాయిజన్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబీకులు ఆమెను స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతోంది. అలాగే మదనపల్లి మండలం బొమ్మన చెరువు పంచాయితీ, కన్నె మడుగు వారి పల్లెకు చెందిన మొగిలిప్ప కొడుకు గంగులప్ప 60 కుటుంబీకులతో గొడవపడి విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి బాధ్యతని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడు. పై రెండు ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సామూహిక ప్రార్థనలు

**కలసపాడు మేజర్ న్యూస్:** కలసపాడు సగిలేరు నది ఒడ్డున ఉన్న చారిత్రాత్మకమైన పరిశుద్ధ.పేతురు మరియు పరిశుద్ధ.పౌలు సి.ఎస్.ఐ పట్టణ దేవాలయం లో చిన్నపిల్లలు భక్తిభావం లో నడవాలని,నీ బాల్యదినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చు కొనుము అని ప్రతిరోజూ బైబిల్ గ్రంధం చదవాలని బిషప్ ఎగ్గొని పుష్ప లలితమ్మ అన్నారు.క్రీస్తువలే ప్రేమించి,నిన్నువలే నీ పొరుగువానిని ప్రేమించాలని, శత్రువులను క్షమించాలని దైవసందేశం అందించారు.అనంతరం బిషప్,గురువులు సామూహిక ప్రార్థనలు చేశారు. దేవాలయానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు.ఈ కార్యక్రమం అనంతరం బిషప్ పుష్ప లలితను కమిటీ సభ్యులు,సంఘస్తులు మరియు ఇతరులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రెవరెండ్ సంజయ్ మధు,రెవరెండ్.ఆశిష్ గాబ్రియేల్,బేబీ సరోజ, రవిక్రిస్తుదారి, సాల్మన్, దయామూర్తి,మోజెస్, శ్రీనివాస్ పాల్,రవివరద,జ్యోతి,కీర్తి,సలోమి, స్వరూప, మార్తమ్మ, డేవిడ్,రాజు, ప్రసన్న,ప్రభాకర్, సునీల్, యెషయా, అరుణ్, కె.జె.ప్రవీణ (చిన్ను) యూత్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల నిర్మాణాలు వేగవంతం



**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె కు సమీపంలోని మల్లయ్య కొండ కు సంబంధించిన ఆలయాల నిర్మాణపు పనులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశాల మేరకు వేగవంతంగా జరుగుతున్నట్లు మల్లయ్య కొండ చైర్మన్ కె.ఆర్ మల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లయ్య కొండ కింద ప్రినాయక స్వామి, ఆంజనేయస్వామి, కొండ మధ్యలో వెలుగు మల్లమ్మ ఆలయం, కొండపైన సంతాన లక్ష్మి గౌరీ మాత ఆలయాల నిర్మాణం పనులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్, డి ఈ గంగయ్య, మల్లయ్య కొండ ఈఓ రమణ ఆధ్వర్యంలో పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి ల సహకారంతో మల్లయ్య కొండ చరిత్రలో లేని అభివృద్ధి జరిగిందని ప్రశంసించారు. ఈ ఆలయాల నిర్మాణాలు పూర్తయితే మల్లయ్య కొండ మరింత అభివృద్ధి చెంది కొండ మరో శ్రీశైలం కొండ ను ప్రతిబింబిస్తుందన్నారు. మల్లయ్య కొండ అభివృద్ధి కోసం సహకరిస్తున్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, భక్తులు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుమ్మసముద్రంలో ఓటరు నమోదు కార్యక్రమం



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట మండలంలో ఆదివారం రెవిన్యూ సిబ్బంది ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి. కొత్తకోట మండలం గుమ్మసముద్రం గ్రామ పంచాయతీకి చెందిన బూత్ నెంబర్ 174, 175లో బూత్ లెవల్ ఆఫీసర్ వీఆర్వో కోటి రెడ్డి, వీఆర్‌పి బాబు మండల ప్రధాన కార్యదర్శి బూత్ కన్వీనర్ దేవరింటి కుమార్ ఆధ్వర్యంలో ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్, ఓటర్ల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. దీంతోపాటు మార్పులు, చేర్పులు, ఉంటే సరి చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ ఏజెంట్ జి. రమేష్, తెలుగుదేశం పార్టీ కార్యకర్త దాసు, జనసేన నాయకులు వెంకీ, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా విధి నిర్వహణలో బిఎల్వోలు బేష్



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో బిఎల్ఓ ల పనితీరు బాగుందని తాసిల్దార్ శ్రీనివాసులు ప్రశంసించారు. ఆదివారం ఆయన మండలంలోని పలు పోలింగ్ స్టేషన్లను ముమ్మరంగా పర్యటించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నూతన ఓటర్లు నమోదుకు ప్రాధాన్యత నివ్వాలని అదేవిధంగా డబుల్ ఎంట్రీలు, ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి షిఫ్టింగ్ ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు తొలగింపు పై దృష్టి సారించాలన్నారు. ఓటర్ నమోదులో అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని ఏదైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమం నిష్పక్షపాతంగా జరగాలని సూచించారు. బిఎల్వోలు సాయంత్రం వరకు పోలింగ్ స్టేషన్లలోనే ఉండి ఫిర్యాదులు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట ఆర్ ఐ వీర ఆంజనేయులు,సీనియర్ అసిస్టెంట్ చంద్ర , రీ సర్వే డిటి లక్ష్మి, వీఆర్వోలు, బిఎల్వోలు, ఓటర్లు ఉన్నారు.

## వైసీపీకి దళితులు బుద్ధి చెప్పాలి

**కలికిరి మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వానికి దళితులు బుద్దిచెప్పాలని, ఆసమయం ఎంతో దూరంలో లేదని పీలేరు నియోజకవర్గ టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు కె. అగస్టీశ్వర్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల లో దళిత యువకుడు శ్యామ్ కుమార్ పై అగ్రవర్ణాల వారు విచక్షణ రహితంగా దాడిచేయడం పట్ల స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఉదయం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత యువకున్ని నాలుగు గంటల పాటు వాహనంలో తిప్పుతూ చిత్రహింసకు గురిచేయడం, తాగడానికి నీరు అడిగితే మూత్రం పోయడం లాంటి అకృత్యాల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుతంలో దళితులపై దాడులు అధికమైనా సంబంధిత అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ప్రభుత్వం దళిత పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. అలాగే విదేశీ విద్యా పథకాన్ని తుంగలోకి తొక్కేసిందని తెలిపారు. దళితుల పై జరుగుతున్న దమనకాండ ఇలాగే కొనసాగితే తగిన మూల్యం చెల్లించక తప్పదని ,ఇక భారత రాజ్యాంగం పట్ల వైసీపీ ప్రభుత్వానికి విలువ ఏమున్నట్లని ప్రశ్నించారు.వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని దళిత సోదలంతా వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కావాలని, అలాగే పీలేరు ఎమ్మెల్యేగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని గెలుపొందేలా సమిష్టి కృషితో పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ వర్మ, మాలతి, అశోకుమార్, గోపి, రెడ్డి, రమణ, రాంబాబు, ఆంజమ్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## బెయిల్ రద్దు చేయాలని హైకోర్టుకు వినతి పత్రం

-గొర్రె శ్రీనివాసులు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** విజయసాయిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టు కు వినతి పత్రం పంపనున్నామని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఏపీలో విచిత్ర పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయని, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరీ ఏపి ప్రభుత్వ లోటుపాట్లను ఎత్తి చూపితే ఆమెను విమర్శించడం సరికాదన్నారు. లిక్కర్ విధానంలో లోపాలున్నాయని, వేల కోట్లు ప్రభుత్వ ఖాతాలో కాకుండా వైసీపీ నాయకుల ఖాతాల్లోకి వెళ్తోందని, లిక్కర్ స్కాంలో విజయసాయిరెడ్డి పాత్రను ప్రస్తావించారని వివరించారు. ఈ విషయములో విజయసాయిరెడ్డి పురందేశ్వరిని దూషించడం దారుణమన్నారు. లిక్కర్ స్కాంలో వైసీపీ పాత్ర వుందని బిజెపి అంటే చంద్రబాబు పై కేసులు నమోదు చేయడం, సాండ్ స్కాంలో వైసీపీ పాత్ర వుందని బిజెపి అంటే చంద్రబాబు పై కేసులు నమోదు చేయడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. గత ఏడాది డిల్లీలో లిక్కర్ మార్ట్ ఆక్షన్ సమయంలో విజయసాయిరెడ్డి 54 షాపులను బినామీ పేర్లతో సొంతం చేసుకుని అక్కడ జే బ్రాండ్ ను ప్రవేశ పెట్టాలని చూస్తే కేజ్రీవాల్ ప్రభుత్వం అడ్డగించిందని వివరించారు. జే బ్రాండ్ మద్యం తాగడం వలన మనిషి నల్లగా మారడం, కడుపులో మంట, గుండెలో మంట సమస్యలు వచ్చి లివర్ చెడిపోవడం, లేదా మనిషి మరణించే ప్రమాదం వుందన్నారు. జగన్ చెప్పిన మద్య నిషేధం అంటే ఆ మద్యం త్రాగే వారిని చంపేయడమన్నారు. ఈ విషయాలను పురందేశ్వరీ కేంద్ర ప్రభుత్వానికి, ప్రజలకు చెప్పారని వివరించారు. నిజాలు ప్రజలకు తెలిపితే దూషించడం సరికాదన్నారు. విజయసాయిరెడ్డి, ఆయనతో పాటు కేసులో ముద్దాయిల బెయిల్ రద్దు చేసి, వారిని జైలులో వుంచి విచారణ జరిపి 6 నెలల్లో తుది తీర్పు వెలువరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులకు బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వినతిపత్రం పంపనున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం, మండల కార్యదర్శి సంజీవ్ పాల్గొన్నారు.

## బస్సుయాత్రను విమర్శించే స్థాయి టిడిపికి లేదు

**కలికిరి మేజర్ న్యూస్ :** వైకాపా చేపట్టిన సామాజిక బస్సు యాత్రను విమర్శించిన తెదేపా నాయకులు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని గత తెలుగుదేశ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు అందించిన సహాయం శూన్యం అని వైసిపి నాయకులు విమర్శించారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం కల్పిస్తూ గత ప్రభుత్వాల కంటే ఎక్కువగా మంత్రి పదవులు కల్పించారని, బీసీలను బ్యాక్వర్డ్ క్యాస్ట్ గా కాకుండా బ్యాక్ బోన్ క్లాసులుగా గుర్తించడం జరిగిందని, గతంలో మైనారిటీలకు ప్రభుత్వం దిగేవరకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని, గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చని చంద్రబాబు ఎక్కడ, ఈ ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చిన జగన్మోహన్ రెడ్డి ఎక్కడ అని విమర్శించారు. యాత్రల పేరుతో ప్రజల్లో తిరిగి అల్లర్లు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోలీస్ వ్యవస్థలపై దాడికి దిగి పోలీసులు కి కన్ను పోగొట్టి ప్రభుత్వ వాహనాలకు నిప్పంటించిన తెలుగుదేశం నాయకులని అరెస్టు చేయకుండా సన్మానం చేయాలా అని, సామాజిక సాధికారత బస్సుయాత్ర కార్యక్రమాలు తప్పుపట్టే అర్హత తెదేపా నాయకులకు కార్యకర్తలకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి వార్డ్ మెంబర్ వేంపల్లి ఖాదర్బాషా, విశ్వనాథ, వైసీపీ సీనియర్ నాయకులు మద్దిరాళ్ల మల్లికార్జున, ఎంపీటీసీ బోగేష్, వైసీపీ మైనార్టీ నాయకులు హనీఫ్, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ భాను ప్రకాష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## పి.యం.జీ.కే.ఏ.వై పథకాన్ని మరో ఐదు సంవత్సరాలు పొడిగించిన ప్రధానమంత్రి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ఆత్మ నిర్భర భారత్ కింద కరోనా మహమ్మారి కారణంగా దేశంలో ఏ ఒక్కరు ఆకలితో అలమటించవద్దని ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ జమ్మలమడుగు పట్టణం ఎస్సీ కాలనీలో బిజెపి యస్సీ మోర్చా మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి యస్సీ మోర్చా స్టేట్ మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగించినందుకు భారతీయ జనతా పార్టీ జమ్మలమడుగు తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు తెలియజేసారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని తక్షణమే యం.డి.యు ఆటోల ద్వారా బియ్యం పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజ శేఖర్, బాలస్వామి, అరవింద్, చిన్నన్న, గణేశ్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వాక్ ఫర్ ఫ్రీడమ్ సన్మాన కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా న్యాయమూర్తి అబ్రహం




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** గ్రామ జ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో వెలుగు ప్రత్యేక పాఠశాల నందు వాక్ ఫర్ ఫ్రీడమ్ సన్మాన కార్యక్రమాన్ని సుభద్ర అధ్యక్షతన ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయమూర్తి అబ్రహం,మూమెంట్ ఇండియా నిషి,ఫెలిషియాలు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి నాలుగు రాష్ట్రాల నుంచి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మానవ అక్రమ రవాణాకు సంబంధించి నాలుగు నెలలుగా అనేక కార్యక్రమాలు నిర్వహించిన పట్టణాలు,గ్రామీణ ప్రాంతాలలో కళాశాలలు,పాఠశాలలు,వసతిగృహాలు,మహిళలు,పిల్లలు, వికలాంగులు, పేదవారు,ట్రాన్స్ జెండర్లకి అనేక రకాలైన అవగాహనను కల్పించిన వారిని ఘనంగా సన్మానించారు.ముందుగా జిల్లా జడ్జి గ్రామజ్యోతి సొసైటీ వ్యవస్థాపకురాలు సుభద్రను ఘనంగా సన్మానించి,అవార్డును అందజేశారు.అదేవిధంగా వెలుగు పాఠశాల భాగ్యలక్ష్మిని కూడా సన్మానించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన నలుమూలల స్వచ్ఛంద సంస్థలకు ప్రతి ఒక్కరికి మెమెంటోలను అందజేశారు.ఈ సందర్భంగా బండపల్లి సుభద్ర మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు నాలుగు రాష్ట్రాలలో ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు లభించిందని ఆ మంచి పేరుకుగాను మూమెంట్ ఇండియా వారు బాంబే నుంచి విచ్చేసి పలు పలువురిని సన్మానించడం జరిగిందని,ఇది తన గొప్ప విజయంగా భావిస్తూ ప్రతి ఒక్కరూ రాబోవు రోజుల్లో అందరూ ఒకటిగా సమాజాభివృద్ధికి సమాజ మార్పు కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా జడ్జి అబ్రహం,అన్ని సహాయ సహకారాలు అందించిన వెలుగు ఉదయ మోహన్ రెడ్డి,భాగ్యలక్ష్మికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.భవిష్యత్తులో తమ సంస్థ ద్వారా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడమే లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

## వృద్ధురాలి హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి ఈశ్వరమ్మ కాలనీలో ఇటీవల జరిగిన వృద్ధురాలి హత్య కేసులో నిందితుడిని మదనపల్లె తాలుక పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. నిందితుడే అరెస్టుకు సంబంధించి ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లె మండలం ఈశ్వరమ్మకాలనీకి చెందిన వేణుగోపాల్ భార్య రెడ్డెమ్మ(62) ఇటీవల దారుణ హత్యకు గురైన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ కేసులో నిందితుడు రామాపురం రవి(40)ని హత్య అనంతరం ఎస్ఐ వెంకటేష్ అదుపులోకి తీసుకున్నారు. మృతదేహంపై ఉన్న గాయాల ఆనవాళ్ల ఆధారంగా నిందితుడు ఆమెను అత్యాచారం చేసి ఆపై హత్య చేసినట్లు దర్యాప్తులో తేలిందని దీంతో నిందితున్ని రామాపురం రోడ్డులో అరెస్టు చేశామని తెలిపారు.

# రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి నిర్లక్ష్యం

## కక్ష సాధింపులకు ఇస్తున్నటువంటి ప్రాధాన్యత రైతాంగ సంక్షేమానికి ఇవ్వకపోవడం దారుణం – టిడిపి ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కరువు పరిస్థితులు కన్నుల ముందు కనిపిస్తున్నప్పటికీ రాష్ట్ర సాగు నీటి ప్రాజెక్టుల విషయాలపై అటు కేంద్రంతో గాని ఇటు తెలంగాణ ప్రభుత్వంతో గాని ప్రతిఘటించే కార్యక్రమాలు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టడం లేదని కేవలం రాజకీయ కక్ష సాధింపులకు ఇస్తున్నటువంటి ప్రాధాన్యత రాష్ట్ర రైతాంగ సంక్షేమం కొరకు ఇవ్వడం లేదని టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం పులి వెందులలోని తన స్వగృహం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించినటువంటి కరువు మండలాల జాబితాలో కడప జిల్లాకు సంబంధించి 33 మండలాలలో ఏ ఒక్క మండలానికి కూడా కరువు మండలంగా ప్రకటించకపోవడం దారుణ మని సాక్షాత్తు జిల్లా కలెక్టరే కెసి కెనాల్ పరివాహ ప్రాంతాల్లో ఎటువంటి పంటలు వెయ్యొద్దంటూ రైతాంగానికి తెలియజేయడం పట్ల, ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఎగువ ప్రాంతంలో వర్షపాతం లేకపోవడం వలన నీటి నిలువ తగ్గిపోవడం వలన కేసీ కెనాల్ కు నీరు రావడం లేదని వాటి కారణంగానే పంటలు పండించడం వద్దన్నారని అలాంటి వర్షాభావ పరిస్థితులు లేనప్పటికీ కరువు మండలాల జాబితాలో ఒక్క మండలం కూడా లేకపోవడం దారుణమని , అన్నమయ్య జిల్లాలో 30 మండలాలకు గాను 18 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని, కడప జిల్లాలో ఒక్కటి కూడా లేకపోవడం ఈ ప్రాంత రైతాంగం పట్ల ముఖ్య మంత్రికి ఉన్నటువంటి నిర్లక్ష్య వైఖరి అని అర్థమవుతుందని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలలో రాష్ట్ర ప్రభుత్వం చేరకపోవడం కారణంగా ఇలాంటి దుర్భర పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్ర రైతాంగం లబ్ధి పొందే అవకాశాలను రైతాంగం పోగొట్టుకోవడం జరుగుతుందని, అదేవిధంగా ఇటీవల తెలంగాణ ఎన్నికల సందర్భంగా కృష్ణ నది జలాలకు సంబంధించి బ్రీజేష్ కుమార్ ట్రిబ్యునల్ గత తీర్పును పునర్ సమీక్షించాలంటే కేంద్రం తెలియజేయగా వాటికి సంబంధించి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి కౌంటర్లు దాఖలు చేయకపోవడం దారుణమని, అదేవిధంగా ఎగువ ప్రాంతాల అయినటువంటి తుంగభద్ర మీద కేంద్ర ప్రభుత్వ సహకారంతో అప్పర్ తుంగభద్రను ఏర్పాటు చేయడం వలన దిగువ ప్రాంతాలైనటు వంటి అనంతపురం కడప కర్నూలు జిల్లాలలో నీటి సౌకర్యాలు కోల్పోవడం జరుగుతోందని అన్నా రు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తిగత కక్షలు మానుకొని రైతాంగ సంక్షేమానికి సహాయపడే విధంగా చర్యలు తీసుకుంటూ కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై కక్షగట్టే చర్యలను ఎండ కట్టే చర్యలు చేపట్టాలని ,లేనిపక్షంలో అదేప ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రైతాంగం పట్ల వైకాపా ప్రభుత్వం వ్యవహరిస్తున్నటువంటి తీరును నిరంకుశ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మైసూరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా పరిశీలన పక్కాగా చేయాలి

## మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, డైరెక్టర్ గంగాధర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఓటర్ల జాబితా పరిశీలన పక్కాగా నిర్వహించాలని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ,ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డిలు బి ఎల్ ఓ లను సూచించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పులివెందుల పట్టణ పరిధిలోని చిన్నన్న రూములు, సత్రం స్కూలు, మంగళ కాలనీ తదితర ఓటర్ల జాబితా పరిశీలనలో భాగంగా బి ఎల్ వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా ప్రకారం అన్ని సక్రమంగా ఉన్నాయా, చనిపోయిన వారి పేర్లు, వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడంతోపాటు కొత్త ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వివరాలను వారు పరిశీలించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ ,పురుషోత్తం డేనియల్, కో ఆప్షన్ చంద్రమౌళి, జేఏసీ ఇంచార్జ్ చంద్రమౌళి ,వైకాపా నాయకులు ఓ తూరు రసూల్, ఇతర వైకాపా నాయకులు బి ఎల్ వోలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరికీ పదవీ విరమణ తప్పనిసరి




సన్మానోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

- ప్రభుత్వ విద్యావతిరేక విధానాలు విరమించుకోవాలి
- పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి
- ఎస్టీయూఏపీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద పదవీ విరమణ సన్మానోత్సవం..

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికీ పదవీ విరమణ తప్పదని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి అన్నారు. ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపంలో స్వచ్ఛంద పదవీ విరమణ సన్మానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏస్టీయూఏపి రాష్ట్ర కన్వీనర్ నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి అధ్యక్షతన వహించారు. పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు, నేతలు స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఏస్టీయూఏపి రాష్ట్ర కౌన్సిలర్, స్థానిక ఎంపిపి పాఠశాల హెచ్ఎం సింగారెడ్డి నరసింహారెడ్డిని కలిసి ఆయనను శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా సుధీర్ఘ ఉద్యోగ జీవితంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సింగారెడ్డి నరసింహారెడ్డి నిరంతరం కృషి చేశారన్నారు. అలాగే ఉపాధ్యాయ విధుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా ఆయన పని చేసిన పాఠశాలల్లో గుర్తింపు తీసుకురావడం జరిగింద న్నారు. అలాగే ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. అయితే ఇంకా పదవి కాలం ఉండగా.. స్వచ్ఛంద పదవీ విరమణ ఇవ్వడం తీరని లోటు అని, చాలా బాధాకర మన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యావ్యతిరేక విధానాలు వెంటనే విరమించుకోవాలని కోరారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ఉన్నత పాఠశాలకు హెచ్ఎం, పిడి, పిఇటి పోస్టులు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాథమికోన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్లను కేటాయించాలని, అప్ గ్రేడ్ ఉన్నత పాఠశాలలకు ప్రధానో పాధ్యాయుల పోస్టులు కేటాయించాలన్నారు. ప్రభుత్వం అంగీకరించిన విధంగా ప్లస్2 తరగతులు ప్రారంభించి అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు ప్రదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, వేంపల్లె జడ్పీటీసీ ఎమ్. రవికుమార్ రెడ్డి, వైకాపా కన్వీనర్, ఏపిఐఐసి డైరెక్టర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు(సర్పంచ్), వేంపల్లె తహసీల్దార్ ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, ఎంఇఓలుబండివీరారెడ్డి,స్టాలిన్ ఐజాక్, ఏస్టీ యూఏపి ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, ఉపాధ్యా యవాణి చీఫ్ ఎడిటర్ గాజుల నాగేశ్వరరావు, మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్ రెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి బాలగంగిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాదాపీర్, జిల్లా అధ్యక్షుడు రమ ణారెడ్డి, కార్యదర్శి ఇలియాస్, ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య తదితర ఎస్టీయూఏపీ నేతలు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల ,బూత్ కమిటీల శక్తి కేంద్రాలలో మాచునురు సుబ్బరాయుడు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కాజీపేట మండలంలోని బీసీ కాలనీలో బిజెపి కడప జిల్లా ఉపాధ్యక్షురాలు పి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షుడు అజయ్ కుమార్ అధ్యక్షతన. మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. అలాగే బూత్ కమిటీలు శక్తి కేంద్రాలు నిర్వహిఒచడంజరిగినది.ముఖ్యఅతిథిగామైదుకూరునియోజకవర్గం కన్వీనర్. మాచునురుసుబ్బరాయుడు పాల్గొనడం జరిగినది మరియు బిజెపి మండలా ధ్యక్షుడు అజయ్ కుమార్. బీసీ బీజేపీ ఎస్సీ మోర్చా కాజీపేట మండల అధ్యక్షుడు ఉదయ్. బిజెపి ఉపాధ్యక్షుడు కృష్ణయ్య. ప్రధాన కార్యదర్శి నరహరి వెంకటరమణ. బిజెపి చాపాడు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి. సెట్ కేంద్రం ప్రముఖులు. బూత్ కమిటీ వారు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# వైసిపి నుండి టిడిపిలోకి భారీగా మహిళలు చేరికలు

## – వైసిపి ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పాడాలని మాధవి రెడ్డి పిలుపు



**కడప మేజర్ న్యూస్ :** నగరంలోని 2వ డివిజన్ చలమరెడ్డి పల్లెలో దాదాపు 50 కుటుంబాలను టీడీపిలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన టీడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, కడప టీడిపి ఇంఛార్జి మాధవి రెడ్డి టీడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, కడప టీడిపి ఇంఛార్జి మాధవి రెడ్డి కామెంట్స్‌టీడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుపైన అక్రమంగా కేసులు పెడుతున్నారు.సిఎం జగన్మోహన్ రెడ్డి రాక్షస ఆనందం పొందుతున్నాడు.కడప లో వైఎస్సార్సీపీ అరాచకం ఎక్కువ ఐపోయింది. యువతకు ఉద్యోగాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా మహిళలకు పెద్దపీట వేస్తాం..ఈ రాక్షస పాలనకు ఓటు అనే ఆయుధంతో వైసిపికి చరమగీతం పాడాలి. ప్రతిఒక్కరూ టిడిపి గెలవడానికి కృషి చేయాలి.

# ఘనంగా కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు

## – వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర





**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీపరిధిలోనిధరణి తిమ్మాయపల్లెగ్రామంలో ఆదివారం శ్రీ కొండయ్య స్వామి 42వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు జన్మదిన వేడుకల్లో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర పాల్గొన్నారు. స్వామి వారి ఆశ్రమంలోకి మున్సిపల్ చైర్మన్‌ని టపాసులు కాల్చి డప్పు చప్పులతో స్వాగతం పలకడం జరిగి ంది. ఈ సందర్భంగా స్వామివారు మాచనురు చంద్రకి శాలువా కప్పి సన్మానించి దీవెనలు అం దించారు. అవధూత కొండయ్య స్వామి వారు మాచనూరు చంద్రకి కేక్ తినిపిం చడం జరిగింది. స్వామి వారి జన్మదిన వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా కొండయ్య స్వామి జన్మదినకేకుకట్‌చేసి భక్తాదులకు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలోయాపరాల వెంకట సుబ్బయ్య, జయరామ్, నరసింహ, తిప్పిరెడ్డిపల్లి సర్పంచ్ బండి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరు మండల నూతన అధ్యక్షుడిగా పల్లె సుబ్బారెడ్డి నియామకం



సుబ్బారెడ్డి ని అభినందిస్తున్న బిజెపి నాయకులు

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండల బీజేపీ అధ్యక్షులుగా పల్లె సుబ్బారెడ్డి ని ఎన్నుకున్నారు. ఆదివా రంభారతీయ జనతా పార్టీ దువ్వూరు మండల కార్యవర్గ సమావేశం దువ్వూరులో బండి వారి కళ్యాణ మండపంలో ఉదయం బిజెపి మండల అధ్యక్షులు అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరవేటి హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా మండలం లోని పెద్ద సింగన పల్లె గ్రామానికి చెందిన పల్లె సుబ్బారెడ్డిని ఎన్ను కొన్నారు. ఆయన ఎన్నికను బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన బిజెపి అధ్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల యొక్క సహకారంతో మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరవేటి హరికృష్ణకు, బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి కి, మండలంలోని నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ విలక్షణమైన పార్టీ అని ప్రజాస్వామ్య లక్షణాలను పునికి పుచ్చుకున్న పార్టీ అని, గత తొమ్మిది సంవత్సరాలుగా బలమైన భారతదేశాన్ని నిర్మించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నదని, పేద ప్రజల క్షేమం కోసం అనేక పథకాలను రూపొం దించడం జరిగిందని, వాటి నీ లబ్ధిదా రులకు, పేదలకు చేర్చడానికి భారతీయ జనతా పార్టీ అహర్నిశలు కృషి చేస్తున్నదని తెలిపారు. దువ్వూరు సెంటర్లో నిరుప యోగంగా ఉన్న పోలీస్ క్వాట ర్స్ స్థలంలో ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి అక్టోబర్ నెలలో భూమి పూజ చేస్తామన్న శాసన సభ్యులు ఎస్. రఘురామిరెడ్డి, తను ఇచ్చిన మాట ప్రకారం బస్టాండ్ నిర్మాణం చేయాలని కోరారు. ఈ విషయాన్ని మండల కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా సభ్యులు తీర్మానాన్ని ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిబిసి గురప్ప, ఎస్-ఎస్ బ్రహ్మాచారి, భూమిరెడ్డి ప్రతాప్, రాయపాటి శ్రీనివాసులు, డిటి హరికృష్ణ, నేలటూరు రంగనాథ్, రమేష్, కృష్ణారెడ్డి, బాల లింగారెడ్డి, రామ చంద్రుడు, భాష ,జయసింహారెడ్డి, బాలనాగిరెడ్డి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పెద్దఎత్తున చేరిన యువత

– సాదరంగా ఆహ్వానించిన ఎస్.రెడ్డి సాహెబ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం, స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజ కవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున యువత కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. షేక్ అర్బాజ్,బయ్యా రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులను స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో షేక్ రెడ్డి సాహెబ్ వారిని కండు వాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ మీనా కుమారి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వై.సురేంద్రరెడ్డి, మైనార్టీ నాయకులు డాక్టర్ ఎస్.కె భాషా,మహబూబ్ పీర్,మహమ్మద్ అలీ,మహమ్మద్ రఫి,పవన్ కుమార్ రెడ్డి,అల్లాబక్షు,నిమ్మన పల్లి నాయకులు ముబారక్ ఖాన్, ఖాశీంవల్లి, గుల్షన్,రాజకుమార్ తదితరులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మా ట్లాడుతూ యు వతకు ఉజ్వల భవిష్యత్తు కావాలంటే అది కాం గ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్య మవు తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం,ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ పరం చేస్తుందని విమర్శించారు. తద్వారా యువత ఉపాధి అవకాశాలను కోల్పోయి నిరుద్యోగ సమస్యతో ఇబ్బంది పడుతుందని గుర్తు చేశారు. ఈ నిర్ణయాలను యువత ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవు తున్నారని వెల్లడించారు. ఏ పార్టీ అయినా అభివృద్ధి పథంలో పయనించాలంటే అది యువత ముం దడుగు వేయడంతోనే సాధ్య మవుతుంద న్నారు. ఇప్పుడిప్పుడే యువత లో మార్పు వస్తోందని కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిస్తుందన్న ఆలోచనలో ఉన్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని, ఇందుకు త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోను కాంగ్రెస్ అధికారం చేపట్టబోతోందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# చౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవ కార్యక్రమంలో సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి,మేజర్‌న్యూస్:** చిన్నమండెం మండలం, దిగువగొట్టివీడు గ్రామ పరిధిలోని రామాపురంలో శుక్రవారం నుండి ప్రారంభమై జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవ కార్యక్రమానికి ఆదివారం మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసిన సందర్భంగా శ్రీ తొగట వీర క్షత్రియ సంఘం, గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికి అమ్మవారికి జ్యోతి ఉత్సవ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు జరిపించి ఆలయ కమిటీ సభ్యులు ప్రసాద్ బాబుకి తీర్థ ప్రసాదాలు అందజేసి అనంతరం శాలువా కప్పి సన్మానించారు. అక్కడ మోడెమ్ చంద్ర శేఖర్, టి. భరత్ కుమార్కలసి ఏర్పాటుచేసిన విందులోఆయన పాల్గొన్నారు. ఈకార్యక్ర మంలో బాలకృష్ణ,రెడ్డయ్య,రామమూర్తి,పెంచలయ్య, ఆంజనేయులు, పెద్దరెడ్డప్ప, సుబ్బయ్య, రఘు నాథరెడ్డి గ్రామకమిటీఅధ్యక్షుడునాగేశ్వరావు, మాజీ ఎంపీటీసీ ప్రతాప్ నాయుడు, గురిజాల సిద్దయ్య నాయుడు, కాంట్రాక్టర్ దేవగోపా ల్నాయుడు, వార్డ్మెంబర్లురెడ్డప్ప, హనుమంతు నాయుడు, కశెట్టివెంకట రమణ, రాజా నాయుడు, మధు సూధన్నాయుడు, రమేష్నాయుడు, సుధాకర్, చిన్ననాగయ్య, అశోక్, గంగాధర్, శివ, ముని, మనోహర్, సహాదేవా, కోటి, మన్నేరు రామాంజ నేయు,పాల్గొన్నారు.

# పేదల పాలిట వరం గరీబ్ కళ్యాణ్ యోజన

– బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్



**వేంపల్లె మేజర్ న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకం కింద పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యం వరంలాంటిదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పేద ప్రజల పట్ల చిత్తశుద్ధితో బిజెపి కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకాన్ని మరో 5 ఏళ్ల వరకు పొడగించడం శుభపరిణామన్నారు. కరోనా సమయంలో ప్రధాని నరేంద్రమోడీ ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. దీంతో దేశంలోని 80 కోట్ల మంది ప్రజ లకు ఉచితంగా బియ్యం పంపిణీ జరుగు తోందన్నారు. అలాగే ఉచితంగా కరోనా వ్యాక్సిన్ కూడా అందించార న్నారు. అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్ రద్దు లాంటి సాహసోపేతమైన నిర్ణయాలతో ప్రధాని మోడీ అలుపెరగని సేవలు చేస్తున్నార న్నారు. ముద్రయోజన, బేటిపడావో-బేటిబచావో, సుకన్య సమృద్ధియోజన, కిసాన్ సమ్మాన్ నిధి, పిఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ తదితర 306 సంక్షేమ పథ కాలు అమలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా స్మార్ట్ సిటీ కింద రాష్ట్రంలోని కాకినాడ, తిరుపతి, అమరావతి, విశాఖపట్నం లను గుర్తించి కేంద్ర నిధులతో అభివృద్ధి చేపట్టడం జరుగుతోందన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ.. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను అగ్రస్థానంలోనిలిచేందుకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుష్మా, సునీల్, ప్రసాద్ రెడ్డి, దొంతు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్వోలు పనితీరు బాగుంది



ఓటర్ల జాబితాపై విచారణ చేస్తున్న ఎమ్మార్వో శ్రీనివాసులు

**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె మండలంలోనిపలుపోలింగ్‌స్టేషన్లనుఎమ్మార్వోశ్రీనివాసులుఆదివారం ముమ్మరంగా పర్యటించి పర్యవేక్షించారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్ర మంలో బిఎల్ఓ ల పనితీరు బాగుందని ఎమ్మార్వో శ్రీనివాసులు ప్రశంసి ంచారు. ఈ సందర్భంగా నూతన ఓటర్లు నమోదుకు ప్రాధాన్యత నివ్వాలని అదేవిధంగా డబుల్ ఎంట్రీలు, ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి షిఫ్టింగ్ ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు తొలగింపు పై దృష్టి సారించాల న్నారు. ఓటర్ నమోదులోఅందినఫిర్యాదులనుక్షేత్రస్థాయిలోక్షుణ్ణంగా పరిశీలించాలని ఏదైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచిం చారు. ఓటరు నమో దు కార్యక్రమంనిష్పక్షపాతంగాజరగాలనిసూచించారు. బిఎల్వోలుసాయ ంత్రం వరకుపోలింగ్‌స్టేషన్లలోనేఉండిఫిర్యాదులు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట కంప్యూటర్ఆపరేటర్లుదినకర్,కిషోర్, వీఆర్వోలు, బిఎల్వోలు, ఓటర్లు ఉన్నారు.

# జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్‌గా చంద్రశేఖరాచారి



**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండల జన విజ్ఞాన వేదిక మం డల కన్వీనర్‌గా చంద్రశేఖ రాచారిని నియమించినట్లు ఆ సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్ తెలిపారు. ఆదివారం పోరుమామిళ్ల గ్రంధాలయంలోజరిగినకార్యవర్గ సమా వేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా చంద్రశేఖరాచారి మాట్లాడుతూ విద్యా ర్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు తన వంతు కృషి చేస్తాన న్నారు. తనను కాశినాయన మండల కన్వీనర్‌గా నియమించినందుకు జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ నెల 10న పాఠశాల స్థాయిలో, 30న మండల స్థాయిలో, డిసెంబర్ 17న జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షలను విజయవంతం చేయాలని ప్రధానోపాధ్యాయులు, కరస్పాన్ డెంట్ లకు ఆయన విజ్ఞప్తి చేశారు. చంద్రశేఖరాచారిఎంపిక పై జె.వి.వి రాష్ట్ర కమిటీ సభ్యులు దేవదత్తం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లి, దాదాపీర్ హర్షం వ్యక్తం చేశారు.

# ఎంపీఎస్ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం...

**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలంలోని వరికుంట్ల విచారణలో ఉన్న సుమారు 300 మంది వృద్ధులకు మరియు చూపు తక్కువైన మహిళలకు, పురుషులకు, ఎంపిఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వరికుంట్ల విచారణ గురువులు రె వడెంట్, ఫాదర్ జయరాజ్ తెలిపారు. ఆదివారం దివ్యబలి పూజ అనంతరం, ఉచిత కంటి చికిత్స పొందుటకు వచ్చిన వారికి ఉచిత కంటి పరీక్షలు, మరియు మందులు, పంపిణీచేశారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో సుమారు 300 మందికిపైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫాదర్ జయరాజు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల క్యాథలిక్ క్రైస్తవ సోదరులకు కడప దయాసిస్ ఎంపీ ఎస్ ఎస్ఎస్ డైరెక్టర్ రెవడెండ్ ఫాదర్, తలారి బాలరాజ్ వారి సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విచ్చేసిన అందరికీ ప్రత్యేకధన్యవాదాలుతెలిపారు. ఈకార్యక్రమంలో,ఎంపీఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బాలశౌరి,జాకోబు,మరియన్నగ్రామ ఉపదేశులు, గొట్లూరు. చిన్నయ్య, అశోక్, జోజి, ఆకు నారాయణ పల్లె ప్రసాద్, నాయన పల్లి ప్రసాద్ పాల్గొన్నారు..



# వాల్మీకి బోయలకు సీఎం జగన్ ఇచ్చిన హామీ ఏమైంది...?

– వాల్మీకుల ఎస్టీ బిల్లు పార్లమెంటులో పెట్టేలా ఒత్తిడి చేయాలి – రౌండ్ టేబుల్ సమావేశంలో విఆర్ఎస్ఎస్ అధ్యక్షులు పొదల నరసింహులు




**మదనపల్లె,మేజర్న్యూస్ :** రాష్ట్రంలోని వాల్మీకి బోయలకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని రౌండ్ టేబుల్ సమావేశంలోవి అర్ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు ప్రశ్నించారు. ఆయన ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నందు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశం అయన మాట్లాడుతూ వాల్మీకుల ఎస్టీ సాధనకై పార్లమెంటులో బిల్లు పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇందులో భాగంగా ఈ నెల 13వ తేది సోమవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుంచి వాల్మీకి సర్కిల్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించిఆర్డీవోకువినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున వాల్మీకి సోదరులు తరలివచ్చి ఐక్యతను చాటి చెప్పడంతోపాటు తమ గళాన్ని గట్టిగా వినిపించాలని కోరారు. అంతే కాకుండా సియం ఇచ్చిన హామీని ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ లోపు వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ రాష్ట్రంలో అమలులోకి తీసుకు రావాలని కోరారు. ఇందు కోసం కేంద్రంపై ఒత్తిడి చేసి అమలుకు కృషి చేయాలన్నారు. ఎన్నికల సమయంలో వాల్మీకి బోయల ఓటుబ్యాంకు కోసం ప్రయత్నాలు చేయవద్దని హితవు పలికారు. రాజకీయ స్వార్థానికి రాష్ట్రంలో వాల్మీకిబోయలను అగ్రవర్ణాల డేగకన్ను పడటంతో రెండువర్గాలుగా విడదీసి నేటికీ తమ ఓటు బ్యాంకుతో గద్దెనెక్కుతున్నారని విమర్శిం చారు. రాజకీయ పార్టీలు,నాయకులు అధికారం కోసం చేస్తున్న కుయుక్తులు ఇప్పటికైనా ఆపి, పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఏపీలో 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ముందు సంక్రాంతిలోపు కేంద్రంపై ఒత్తిడి చేసి వాల్మీకి బోయలకు గిరిజన జాతిగా గుర్తింపుకు సహకరించాలనికోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొగ్గిటి కృష్ణ మూర్తి,మహిళా జిల్లా అధ్యక్షురాలు మేసా మాలతీ,నియోజకవర్గం ఉపాధ్యక్షులు గౌరమ్మ, కాటినేని సూరి,కృష్ణ మూర్తి, చలపతి,విజయ్ కుమార్, సుబ్బు, నిమ్మనపల్లి మండలం అధ్యక్షులు మల్లేశ్వర స్వామి, నరసింహులు ,శ్రీరాములు, తేజ,మంజునాథ్ లు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా ముగిసిన రక్తదాన శిబిరం

– పాల్గొన్న రిమ్స్, రెడ్ క్రాస్ సంస్థలు



**పుల్లంపేట, మేజర్న్యూస్:** రక్తదానం చేసి ప్రాణ దాతలు కండి అనే నినాదానికి స్పందించిన దాతలురైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేటలో జరిగిన రక్తదాన శిబిరానికి పెద్ద ఎత్తున హాజరై రక్తదానం చేశారు. అయోధ్య రామ మందిర నిర్మాణం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులకు గుర్తుగా, హుతాత్మ దివాస్ సందర్భంగా బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పుల్లంపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు నిర్వహించిన రక్తదాన శిబిరానికి దాదాపు 100 మందికి పైగా రక్త దాతలు హాజరై మరొకరికి ప్రాణదానం చేసేందుకు రక్తాన్ని అందించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కడప రిమ్స్ వైద్యులు మరియు రెడ్ క్రాస్ సొసైటీ వారు హాజరై దాతల నుండి రక్తాన్ని సేకరించారు. రక్తదానంచేసినవారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా పుల్లంపేట ఎస్సై రఘురాం హాజరై నిర్వాహకులను, రక్తదాతలను అభినందిం చారు. ఈ సందర్భంగా వి హెచ్ పి బజరంగ్ దళ్ నాయకులు మాట్లాడుతూ దేశము కోసము ధర్మము కోసము, రామ జన్మభూమి ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా విశ్వహిందూ పరిషద్ – బజరంగ్ దళ్ హుతాత్మ దివాస్ (అమర వీరుల సంస్మరణ దినోత్సవం) నిర్వహిస్తున్నారనీ, అందులో భాగంగా ఆదివారం పుల్లంపేట ప్రభుత్వ వైద్యశాలలో విశ్వహిందూ పరిషద్ – బజరంగ్ దళ్ రక్త దాన శిబిరము ఏర్పాటు చేశామని ఈ కార్యక్రములో 100 మంది రక్త దానం చేసి కడప రిమ్స్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ వారికి అందజేశారనీ, ప్రాణం కాపాడేందుకు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, రక్తదాన శిబిరంలో తమకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో కూడా మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి ఉపయోగపడే విధంగా వ్యవహరిస్తామని వారు తెలియజేశారు.

# వైసిపి అరాచకాలపై ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడతారా

– కమలాపురం టిడిపి ఇన్ చార్జ్ పుత్తా నరసింహారెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్ :** వైసీపీ వైసిపి నాయకుల అరాచకాలపై ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడతారా కమలాపురం టిడిపి ఇన్ చార్జ్ పుత్తా నరసింహారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం పుత్తా విలేఖరులతో మాట్లాడుతూలో ఎమ్మెల్యే రాచ మల్లు అరాచకాలకు టిడిపి కార్యకర్తలు బలవు తున్నారని అన్నారు. డ్వాక్రా మహిళల విషయంలో ప్రవీణ్ ఇంటి పైనే వైసీపీ నాయకులు దాడి చేసి తిరిగి వారి పైనే కేసులు నమోదు చేసి, జైలు పాలు చేశారన్నారు. తప్పులు, దాడులు చేసేది వైసీపీ అయితే కేసులు మాత్రం టిడిపి వారిపైన నమోదు చేయడం పరిపాటిగా మారిందన్నారు. బెనర్జీ పై గతంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైసీపీ కౌన్సిలర్లను బెదిరించిన విషయంలో కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. బెనర్జీ, టిడిపి కార్యకర్తలు భరత్, రాము ల మధ్య వాగ్వాదం, దాడి విషయంలో ప్రవీణ్ పేరు చేర్చడం సరికా దన్నారు. త్వరలో మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అధికార పార్టీకి వత్తాసు పలికే అధికారులపై కూడా చర్యలు తప్పవని అన్నారు. ప్రొద్దుటూరు లో జరుగుతున్న పరిణామాలపై త్వరలోనే డిజిపి ని కలిసి తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈ. వి. సుధాకర్ రెడ్డి, బండి భాస్కర్ రెడ్డి, జి. వి. ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దగా కోరు ప్రభుత్వాన్ని గద్దె దించండి



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని పాలిస్తున్న దగాకోరు ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించాలని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని వలసపల్లె రోడ్డు షాది ఖాన వీధులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల సమయంలో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి సీఎం గాద్దెక్కిన జగన్ రెడ్డి నేడు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో రాక్షస సాగుతోంది అరాచక పాలనకు చెమరగితం పాడేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దిగిపోవాలని గతంలో అంబేద్కర్ రాజ్యాంగం నడిచేది అని, ఇప్పుడు రాజారెడ్డి రాజ్యం నడుస్తుందన్నారు. ఈ సైకో జగన్ పై రావాలని రాబోయే ఎలక్షన్లలో సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదంతో ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని పనిచేసే కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ గుర్తిస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రతి గడప తిరుగుతూ వివరిస్తూ కరపత్రం తెలుసుకుంటూ రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంతో అందరి సమస్యలు తీర్పుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి జయరామిరెడ్డి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, 273 బూత్ నాయకులు యువకులు అభిమానులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితా ప్రక్రియ పరిశీలన

రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలోని సత్రం స్కూల్ నందు జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రక్రియను పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పరిశీలించడం జరిగింది ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఈ ఓటర్ల జాబితా మీద ఆధారపడి ఉంటుందని కనుక ఎటువంటి అభ్యంతరాలు అవాంతరాలు డబల్ ఎంట్రీ ఉన్నటువంటి ఓటర్లను స్థానికంగా లేనటువంటి ఓటర్లను చనిపోయినటువంటి ఓటర్లను గుర్తించి వాటిని తొలగించవలసిందిగా కోరడమైనది అదేవిధంగా కొత్తగా ఓటర్లను ఎవరైనా నమోదు చేసుకోవాల్సి వస్తే వారిని పరిశీలించి సరైన ఆధారాలు ఉంటే కచ్చితంగా ఓటర్ నమోదు చేయవలసిన బాధ్యత బి ఎల్ ఓ లేదే అని వల్లనే ఏవైనా అభ్యంతరాలుఉంటే వాటిని కఠినంగా వ్యవహరించవలసి ఉంటుం దని ఈ సందర్భంగాభూమిరెడ్డిరాంగోపాల్రెడ్డి బి ఎల్ ఓలకు సూచిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి,నారేపల్లి రమణారెడ్డి, పులివెందుల పట్టణ యూత్ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, రోటరీపురం రఫీ మొదలగు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# బట్టలు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే



**రామాపురం మేజర్ న్యూస్ :** రాజంపేట టిడిపి పార్లమెంట్ఉపాధ్యక్షుడు గడికోట భాస్కర్ రెడ్డి తండ్రి గడికోట ఈశ్వర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సరస్వతి పల్లి గ్రామంలోఏర్పాటు చేసిన సహాయ సేవా కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసన సభ్యులు రాయచోటి టీడీపీ ఇంచార్జి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పేదమహిళలకు చీరలు, మగవారికి, ప్రోత్సాహకాలు భారీగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాస్కర్ రెడ్డి తన తండ్రి తన తండ్రి గుర్తు చేసుకుంటూ పేదలకు బట్టలు పంపిణీ చేయడ సంతోషంగా ఉన్నారు అనంతరం గ్రామంలో బాబు గ్యారెంటీ ప్రోగ్రాం లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశంనాయకులు అనంత పద్మనాభ రెడ్డి అన్నయ్య శివయ్య బాబు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు

# యూనివర్శిటీ చదరంగం జట్టుకు మిట్స్ విద్యార్థి ఎంపిక



**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఈసీఈ చివరి సంవత్సరం చదువుతున్న ఎన్.మణికంఠేశ్వర్ రెడ్డి చదరంగంలో జేఎన్టీయూ అనంతపురం ఇంటర్ యూని వర్సిటీ సెలక్షన్లలో యూని వర్సిటీ టీంకు ఎంపిక యినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ కావలిలోని రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన చదరంగం సెలెక్షన్లలో ప్రతిభ కనపరిచి యూనివర్సిటీ టీంకు ఎంపికయినట్లు ఆయన అన్నారు. తమిళనాడులోని భారతిదాసన్ విశ్వవిద్యాలయంలో జరుగు ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో పాల్గొంటారని ఆయన అన్నారు. ఎంపికయిన విద్యార్థిని కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్,అధ్యాపకులువిద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక నియోజకవర్గంలోని 5 మంది లబ్ధిదా రులకు 10 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కు లను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దు టూరు నియోజకవర్గంలో అనేకమంది అనారోగ్యంతో చికిత్స పొందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా సుమారు 6 కోట్ల రూపాయల నిధులు మం జూరయ్యాయన్నారు. సీఎం సహాయనిది ప్రజ లకు ఒక వరమని డాక్టర్ వైయస్సార్ పాల నలో ప్రజలకు ఎంతో ఉపయోగపడిందన్నారు. ప్రస్తుతం ఆయన తనయుడు జగన్మో హన్ రెడ్డి పాలనలో మరింత మెరుగుపరిచి ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన లబ్ధిదారులకు ఊరటనిచ్చిం దన్నారు. డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారానే కాకుండా సీఎం సహాయ నిధి ద్వారా ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుం దన్నారు. గత చంద్రబాబు పాలనలో సీఎం సహాయనిధి ద్వారా ఎలాంటి మేలు జరగలేద న్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మనసున్న నాయకుడు కాబట్టి పేద ప్రజలు ఆరోగ్యంతోబాధపడుతూడబ్బులు లేని కారణ ంగా ఎవ్వరూ చనిపోకూడదన్న భావనతో పాలన కొనసాగిస్తున్నారు. ఈ సమావేశంలో వైసిపిరాష్ట్రఅదనపుకార్యదర్శి పోరెడ్డి నరసిం హారెడ్డి రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారి టీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మండల కన్వీనర్ మార్తల ఓబుల రెడ్డి వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# విద్యార్థి నిరంతరం శ్రమిస్తే లక్ష్యం సాధించ వచ్చు : చల్లా రాజగోపాల్ యాదవ్



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** విద్యార్థి నిరంతరం శ్రమిస్తే లక్ష్యం నుంచి ఎంతటిదైనా చిన్నబోతుం దని తద్వారా ఏమైనా సాధించవచ్చుని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకృష్ణాలయ యాదవ సేవ కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ తెలిపారు. ఆదివారం స్థానిక సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ మిషన్ స్టేట్ ఫస్ట్ ర్యాంకు ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చల్లా రాజగోపాల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితే దానికి తోడు ఇనిస్టిట్యూట్ వారు ఇచ్చే సూచనలు పాటిస్తూ చదివితే ఎంతటి విజయాన్ని అందుకోవచ్చున్నారు. మీరు సాధించే విజయాల ద్వారా ఇన్స్టిట్యూట్ కు మంచి పేరు వస్తుందన్నారు. త్వరలో గ్రూప్ 2 నోటిఫికేషన్ వస్తుందని అందరూ మంచి ర్యాంకు సాధించాలని ఆకాంక్షించారు. సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు గ్రూప్2లో ఫస్ట్ ర్యాంకు సాధిస్తే రూ. 1.16 లక్షలు, జోన్ పరిధిలో ఫస్ట్ ర్యాంకు సాధిస్తే రూ. 50,116 బహుమతిగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ రెండు ర్యాంకులు మన ఇనిస్టిట్యూట్ కే రావాల న్నారు. నాకోడలు కూడా గ్రూప్ వన్ ఎగ్జామ్స్ రాసి 8వ ర్యాంకు సాధించి డీఎస్పీ పోస్టు సాధిం చారన్నారు. ఆమెను కూడా ఇన్స్టిట్యూట్ కి పిలిపించి గ్రూప్ ఎలా సాధించాలో ఆమె సలహాలు సూచనలు ఇప్పిస్తానన్నారు. ఏదైనా కష్టపడితేనే సాధించగలుగుతామన్నారు కష్టపడి చదివితే సరస్వతి దేవి తోడుతుందన్నారు. నేను కూడా ఇంటర్మీడియట్ విద్యార్థులను బాధ్యతగా కొంత మంది బాధ్యత తీసుకొని చదివిస్తున్నానని, వారు కూడా మంచిగా చదువుకొని భవిష్యత్తు బంగారు బాటలు వేసుకోవాలని కోరుతున్నాన న్నారు. భవి ష్యత్తులో నేను కూడా ఇలాంటి ఇన్స్టిట్యూట్ ఒకటి నడపాలని పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నడపాలని ఆలోచన ఉందన్నారు. మీరు కూడా మంచిర్యాంకులు సాధించి ఉన్నత ఉద్యోగాలు ఉన్నప్పుడుపదిమందికిసాయం చేయాలని ఆలోచన ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో సిద్దార్థ్ ఫౌండేషన్ అధ్యక్షులు సిద్ధార్థ యాదవ్, హరిత ఫౌండేషన్ అధ్యక్షులు సంజీవరాయుడు యాదవ్, ఎస్సీ రైట్స్ ప్రొటక్షన్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడి చంద్రబాబు, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు సూలం లక్ష్మీదేవి టైలర్ ప్రసాద్, నేలటూరు దస్తగిరి బాషా, రామయ్య గౌడ్, ఈశ్వర్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానికమట్టిమసీదువీధి నందు దస్తుమియా అండ్ సన్స్ షేక్ ఖాదర్ వలీ ఆధ్వర్యంలో గార్మి పండగ సందర్భంగా ఆదివారం జెండా చెట్టు దగ్గర దర్గా వద్దకు జెండాను మేళ, తాళాలతో ఊరేగింపు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి ప్రధాన కార్యదర్శి ,అంజుమన్ ప్రెసిడెంట్ ముక్తియార్ చేతుల మీదుగా దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కుల మతాలతీతంగా గార్మి పండుగ నిర్వహించి అన్నదానం చేయడమే కాకుండా ప్రతి సంవత్సరము దివ్యాంగులకు, వయోవృద్ధులకు, మద్రాసాలలో చదివే విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవాసొసైటీరాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, వై. చలపతిరావు, దివ్యాంగులు పాల్గొన్నారు.


సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


# నో సమ్ బ్రాంచ్ కెనాల్‌కు మరమ్మత్తు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నో సం బ్రాంచ్ కెనాల్ కు పూడిక తీసి పనులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం సాయంత్రం జమ్మల మడుగు మండలం ఉప్పలపాడు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి పర్యటించడం జరిగింది. ఇటీవల కాలంలో వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని మైలవరం జలాశయం నుంచి నీటిని విడుదల చేపించడం జరిగింది. నీటిని విడుదల చేసిన కూడా కొన్ని గ్రామాలకు నీరు వెళ్లడం లేదని తెలుసుకున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నొస్సం బ్రాంచ్ కెనాల్ మొత్తం పరిశీలించడం జరిగింది. కెనాల్ మొత్తం మట్టితో నిండిపోవడం వలన కెనాల్ కింద సాగులో ఉన్న పొలాలకు మైలవరం నుంచి నీరు విడు దల చేసిన కూడా చివరి అయకట్టు వరకు నీళు వెళ్లడం లేదు అని తెలు సుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఉప్పలపాడు గ్రామం వద్ద కెనాల్ వద్ద కాలువ మొత్తం మట్టి నిండు కున్నదని పరి శీలించి వెంటనే ఇరిగేషన్ అధికారులను వెంటపెట్టు కుని కాలు వలో ఉన్న పూడికను తీయడానికి సొంత ఖర్చుతో జేసీబీ యంత్రాలతో మట్టిని తీపించడం జరిగింది. ఈసమస్యనుతెలుసుకుని వెంటనే పరిష్క రించిన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డికి ఉప్పలపాడు,గుండ్లకుంట,మేడిదిన్నె, పాలూరు చదిపి రాళ్లదిన్నె గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలియ చేశారు. ఉప్పలపాడు గ్రామ రైతులు, పెద్దముడియం మండలానికి చెందిన రైతులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ రోప్ జంప్ కాంపిటీషన్‌కు జిల్లా విద్యార్థి ఎంపిక

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం అంతర్జాతీయ రోప్ జంప్ పోటీలకు ఎన్నికైన రాజుపాలెంకు చెందిన పోరెడ్డి శివకుమారి, నరసింహారెడ్డిల కుమారుడు సత్యసింహారెడ్డిని డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, జింకా సుబ్రహ్మణ్యం లు ఘనంగా సన్మానించారు. మహారాష్ట్రలోని షిరిడీలో జరిగిన జాతీయ పోటీలలో బంగారు పతకం సాధించిన సత్యసింహారెడ్డి థాయిలాండ్ లో డిసెంబర్ 15న జరిగే పోటీలలో మన దేశం తరఫున పాల్గొననున్నాడు. అయితే మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఈ క్రీడాకారునికి విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు కోటా ఓబుల్ రెడ్డి రూ. 2000, మురుకూటి ట్రస్ట్ వ్యవస్థాపకులు మురుకూటిసూర్యనారాయణ రెడ్డి రూ. 2000 విరాళం అందించారు. అలాగేస్వచ్ఛంద సంస్థలు, దాతలు ఎవరైన చేయూత నిచ్చి ఈ క్రీడాకారునికిప్రోత్సహించాలన్నారు. రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల అధ్యాపకులు ఆకేపాటి శివ శంకర్ రెడ్డి, పంజగల మధు సూ దన్‌బాబు, మురికి సూర్యనారాయణ రెడ్డి ప్రముఖ రచయిత జింక సుబ్రహ్మణ్యం రాష్ట్రభాషోపాధ్యాయసంస్థరాష్ట్ర అధ్యక్షులు అంకాల కొండయ్య కోశాధికారి గంగాధర్ అధ్యాపకులు రమణ నాగేశ్వరరావు మాధవరెడ్డి సాయికుమార్ పాల్గొన్నారు.



# చైతన్య స్వచ్ఛంద సంస్థలో ఘనంగా సువర్ణ ప్రాసన



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు ఆదివారం పుష్యమి నక్షత్రాన్ని పురస్కరించుకొని చిత్తూరు జిల్లా, మంగళంపేట గ్రామం,గోవనం ట్రస్ట్ సాకారంతో కురబలకోట మండలం,మట్లివారిపల్లి గ్రామం,అమృత వాటిక,గోవనం ట్రస్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ చిటికి వెంకటరమణ ఉచిత సువర్ణ ప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా గోవనం ట్రస్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ చిటికి వెంకటరమణ మాట్లాడుతూ సువర్ణ ప్రాసన అంటే బంగారంతో చేసిన ఒక చూర్ణం దీనిలో తేనె,ఆవు నెయ్యి,శతావరి,అశ్వగంధ మూలికలు కలవు.ఈ ద్రవము తీసుకోవడం ద్వారా శారీరక ధృఢత్వం,మానసిక స్థితి,వ్యాధి నిరోధకత మెరుగు పడుతుందని తెలిపారు.దీనిని తరచుగా ఒక నెల రోజులు తీసుకోవడం ద్వారా ఏక సంతాగ్రహులుగా అవుతారని,ఈ పుష్యమి రోజున ఈ ద్రవాన్ని బిందు రూపంలో తీసుకోవడం మొదలుపెడితే గొప్ప ప్రయోజనాలు లభిస్తాయని,దీన్ని పుట్టిన బిడ్డ నుంచి 15 సంవత్సరాల పిల్లలు తీసుకోవాలని తెలిపారు.ఈ చూర్ణం వలన ఎటువంటి దుష్ప్రయోజనాలు ఉండవని తెలియజేశారు.దాదాపు 80 మంది చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చిన్నారులకు ఈ ద్రవాన్ని బిందు రూపంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎం.పి. ఆనందన్, చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ కోశాధికారి పి.గిరిజమ్మాల్,ముత్తు ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయులు,గోవనం ట్రస్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అమృత వాటిక,గోవనం ట్రస్ట్ ప్రాజెక్టు డైరెక్టర్ చిటికి వెంకటరమణ,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్, కోశాధికారి పి.గిరిజమ్మాల్, ముత్తు ఆంగ్ల మధ్యమ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది,చిన్నారులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ వివిధ మోర్చ అధ్యక్షులు నియామకం

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ వివిధ మోర్చాలకు సంబంధించి నూతన అధ్యక్షులను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్రరావు నూతనంగా ఎన్నికైనటువంటి వివిధ మోర్చా అధ్యక్షులకు నియామక పత్రాన్ని అందించారు. రూరల్ మండలం కిసాన్ మోర్చా అధ్యక్షులుగా సి .మురళీ కృష్ణారెడ్డి, ఎస్టీ మోర్చా పట్టణ అధ్యక్షునిగా రాగాల రమణయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా జమ్మయ్య, మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షునిగా మౌల, మైనార్టీ మోర్చా రాజుపాలెం మండలం అధ్యక్షునిగా మౌలా అస్మత్, బీజేవైఎం అధ్యక్షునిగా వరప్రసాద్ రెడ్డి, జిల్లా సెక్రటరీగా చింతకుంట రామసుబ్బయ్య, ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా మోహన్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్చార్జ్ సుధాకర్ రెడ్డి, జిల్లా మైనారిటీ అధ్యక్షులు జబీవుల్లా ,రవి,పట్టణ మాజీ బీజేవైఎంఅధ్యక్షులు పర్లపాడు గౌరి శంకర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్ న్యూస్:** పట్టణపరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ జేఈ ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా, విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. స్థానిక పులివెందుల రోడ్డులోని కందుల కాంప్లెక్స్(కొత్త), బిజిఎస్ ఎలక్ట్రానిక్స్, రాయచోటి బైపాస్, ఎన్టీఆర్ సర్కిల్, ఆర్ఎన్ కాలనీ, ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపం, ఫైర్ స్టేషన్, ఏపి గురుకుల పాఠశాల తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, రైతులు, వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# పునాది రాళ్ళకే పరిమితమా....? : ఉక్కు పరిశ్రమ నిర్మించరా...?

కడప ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలి - విశాఖ ఉక్కు పరిరక్షణకై విద్యాసంస్థల బంద్



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** కడప ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలని విశాఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తేదీన జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల. శివకుమార్,ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ కుమార్ లు పిలుపు నిచ్చారు.స్థానిక అర్ అండ్ బి అతిథి గృహం నందు కరపత్రాలు విడుదల చేశారు.నిర్మాణ మవుతుం దన్నాఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా ఎన్నేళ్లని రాయలసీమను కరువు సీమని చెప్పుకుం దాం. ఎన్నాళ్ళని ఉద్యోగాల కోసం, ఎ ఉపాధి కోసం వలసలు వెళదాం. పాకుల నిర్లక్ష్యానికి బలి అవుతూనె ఉందానారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో కడప ఉక్కు పరిశ్రమ నిర్మించాలని చట్టం చేశారుకదా మరి ఎందుకు నిర్మించలేదు అని ప్రశ్నించారు ఇప్పటికి ఉక్కు పరిశ్రమకు ముగ్గురు ముఖ్యమంత్రులు మూడు శంకుస్థాపనలు, నాలుగు పునాదిరాళ్ళు వేశారే తప్ప కనీసం 300 కోట్ల రూపాయలు కూడా నిధులు కేటాయించకుండా ఉక్కు పరిశ్రమ ఎలా నిర్మాణమవు తుంద న్నారురాయసీమలో వానలు తక్కువగా కురవచ్చు కానీ ఖనిజ సంపద వనరులు విరివిగా ఉన్నాయి. వాటి ద్వారా పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి 2007 జూన్ 10న జమ్మలమడుగు మండలం చిటిమిటి చింతల వద్ద బ్రహ్మణి ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాల్లో పూర్తి చేసి ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. అందుకు 10,760 ఎకరాల భూమిని తక్కువ ధరకు కొనుగోలుచేసి కేటాయించారు. మరో 4 వేల ఎకరాలు విమాశ్ర యానికి కేటాయించారు. ఆయన ప్రమాదంలో మరణించిన తరువాత గాలి జనార్ధన రెడ్డి అవినీతిమూలంగా పరిశ్రమ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ప్రభుత్వం మే 9 స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో పరిశ్రమ నిర్మించాలని ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా రాష్ట్ర విభజన జరిగే సందర్భంలో పార్లమెంటులో చేసిన విభజన చట్టంలో ఉక్కు పరిశ్రమను నిర్మిం చాలని చట్టం చేశారు.2014లో అధికారం లోకి వచ్చిన చంద్రబాబునాయుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కౌగిలిలో ఒదిగి 2018 తరువాత ప్రత్యేక హెూదా, విభజన హామీలు నెరవేర్చుకోలేకపోయి పార్లమెంటులో చేసిన దానికి విలువ లేదని బిజెపి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె వద్ద 2018 సెప్టెంబర్ 27వ తేదీన 18 వేల కోట్ల అంచనా వ్యయంతో మూడు మిలియన్ టన్నుల సామర్ధ్యంతో రాయల సీమ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. నిధులు కేటాయించలేదు. ఆయన అధికారం కోల్పోయారు. అధికారం చేజిక్కించుకున్న ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 డిసెంబర్ 23వ తేదీన జమ్మలమడుగు సమీపంలో ఆంధ్రప్రదేశ్ హైగ్రేడ్ స్టీల్ లిమిటెడ్ పేరుతో ఉక్కు శ్రీ పరిశ్రమకు శంకుస్థాపన చేసి పునాదిరాయి వేసి, నాలుగోసారి ఫిబ్రవరి 15, 2023న శంకుస్థాపన చేశారు. నిధులు కేటాయించకుండా మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ఉత్తుత్తి హామీలు ఇచ్చారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని దండు కట్టి మోసం చేస్తున్న పాలకులపై దండయాత్ర చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఎవరోవస్తారు ఏదో చేస్తారు అనుకుంటే పొరపాటే మనం మన హక్కుల కోసం పోరాడే సాధించుకుందాం. 8న జరిగే విద్యాసంస్థల బంద్ జయప్రదం చేద్దాం అని నినదించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులు మహేష్,అంజి,ఎస్ ఎఫ్ ఐ నాయకుడు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ,పురంధరేశ్వరిని విమర్శిస్తే సహించేది లేదు

– ఏ.వి.సుబ్బారెడ్డి వ్యాఖ్యలను ఖండించిన నాయకులు




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మరియుబిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధరేశ్వరిని విమర్శిస్తే సహించేది లేదని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చారాష్ట్ర కార్యవర్గ సభ్యులు మక్కినేని వేణుగోపాల్, రాజంపేట జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్,జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరి భవాని,పట్టణ ఉపాధ్యక్షులు శబరిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో క్రియా శీలకంగా వుంటూనే స్థానిక వైసీపీ నాయ కులకు తొత్తుగా వ్యవ హరిస్తూ పార్టీ యొక్క ఎదుగుదలకు ఏమాత్రం సహకరించకుండా బీజేపీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా అనేక కార్యకలాపాలు పాల్పడినందుకే ఏ.వి. సుబ్బారెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం మద్యం మాటున చేస్తున్న అవినీతి అరాచకాలను ప్రజల ముందు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి లేవనెత్తిన అంశాన్ని పక్కదోవ పట్టిస్తూ ఆమెను వ్యక్తిగతంగా బెదిరిస్తూ వైసీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన అసత్య ఆరోపణలను తిరిగి అవే మాటలు సిగ్గు లేకుండా బీజేపీ నుండి సస్పెండ్ అయిన తరువాత కూడా ఏ.వి.సుబ్బారెడ్డి బీజేపీ నాయ కుడిగా మీడియాతో మాట్లాడారంటే ఇతను వైసీపీ పైడ్ ఆర్టిస్ట్ అని అర్థమవుతోందన్నారు.కేవలం వైసీపీ నాయకులు తమ వైఫల్యాలను, అవినీతి, అరాచకాలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఒక్కొక్కటి బయటకు తీస్తున్నందు నవాటిని పక్కదోవ పట్టించేందుకు బీజేపీ నుండిసస్పెండ్ అయిన ఏ.వీసుబ్బారెడ్డి లాంటి అనైతిక వ్యక్తులను పైడ్ ఆర్టిస్టులుగా ఉపయోగి స్తున్నారన్నారు.ఏవీ సుబ్బారెడ్డి లాంటి చిల్లర వ్యక్తు లను వినియోగించుకొని ఎన్ని చిల్లర వేషాలు వేసినా బీజేపీ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్య కలాపాలను ఏండగడుతుంది.మరోసారి ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు

# కూల్చి వేసిన ఇండ్లకు నష్టపరిహారం కల్పించాలి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్లలోని అంబేద్కర్ విగ్రహము ముందు జీబినగర్ కాలనీలో నివాసము ఉన్నా పేదల ఇండ్లను కూల్చిన తాసిల్దార్ గంగయ్య ను సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులుఅన్వేష్, మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు డిమాండ్ చేశారుఆదివారం ఉదయం స్థానిక పోరుమామిళ్ల అంబేద్కర్ సర్కిల్లో వద్ద జి.బి నగర్ కాలనీ లో కూల్చిన ఇండ్లను కూల్చిన బాధితులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వంట వార్పు నిర్వహించడం జరిగిందని వారన్నారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యు లు అన్వేష్ మండల కార్యదర్శి ఎన్ భైరవప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం జి.బినగర్ కాలనీలో నివాసం ఉన్న పేదలకు పట్టాలు మంజూరు చేయాలికాని, ఏం తరబడి పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు వెంటనే కూల్చిన ఇండ్లుకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు రంగసముద్రం రెవెన్యూ పొలంలో అధికారపార్టీ నాయకులు ప్రభుత్వభూ ములను ఆక్రమించడం బోగస్ పట్టాలు సృష్టించడం ప్లాట్లు వేసి తయారుచేయడం చట్టవిరుద్ధంగా అమ్ముకోవడం దుర్మార్గంగా ఉంద న్నారు పెద్దలకు ఒక న్యాయం... పేదల ఇండ్లు కూల్చడం తాసిల్దార్ కు ఒక న్యాయంగా ఉందా? అనీఅన్నారు పోరుమామిళ్ల చుట్టంప్రక్కల గ్రామాల్లో పేదలకు ఉపాధి అవకాశాలులేక పట్టణంలో ఉపాదికోసం వలసవచ్చిన పేదలు ప్రభుత్వస్థలంల్లోరెండు సెంట్లు ఇండ్లునిర్మించుకుంటే రెవున్యూఅధికారులు పట్టాలు మౌళిక సదుపాయాలు కల్పించాల్సింది పోయి పేదలు నిర్మించుకున్నా ఇండ్లును రెవెన్యూ అధికారులు, పోలీసులు కూల్చవేయడందుర్మార్గం అన్నారు పేదలు నిర్మించుకున్నా ఇండ్లును కూల్చడంపై రెవెన్యూఅధికారి వైఖరిని నిరసిస్తూ నవంబర్ ఆరవ తేదీన తాసిల్దార్ వారి కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్నట్లు వారు తెలిపారుఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్ అవాజ్ జిల్లా అధ్యక్షుడు చాంద్ బాషా బాధి త కుటుంబాలకు చెందిన గురమ్మ, లక్ష్మి దేవి సుధాకర్ రమణయ్య నాగయ్య సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు షేక్ గౌసియాబేగం, బీబీ, లూర్దుమేరీ, వరలక్ష్మీ, ఆటో యూనియన్ మండల కార్యదర్శి చిన్నయ్య,చిన్నప్ప, ప్రసాద్ సుందరయ్య, కంటా శ్రీను కాలనీవాసులు పాల్గొన్నారు

# నవంబర్ 11న మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

– దండోరా ప్రచార రథం ప్రారంభం



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతకై నవంబర్ 11న హైదరాబాద్ లో జరప తలపెట్టిన మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం జమ్మలమడుగు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దండోరా ప్రచార రథాన్ని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు జండా ఊపి ప్రారంభించారు. దళిత నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ మంగ దొడ్డి సింగరయ్య, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మేకల ఆంజనేయులు, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు నల్లప్ప తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా హాజరై వర్గీకరణకు అనుకూల ప్రకటన చేస్తారని చెప్పారు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని 6 మండలాలలో భారీగా వాహనాలు ఏర్పాటుచేస్తున్నందునప్రజలువేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు కె. బాల ఓబయ్య, ప్రధాన కార్యదర్శి మబ్బు గురుస్వామి, ఓబులేసు, కొండయ్య, నియోజకవర్గ ఇన్చార్జి వై. చిన్నయ్య, జిల్లా నాయకులు నరసింహులు, చంద్రకుమార్ , బొంతల ఓబులేసు, నియోజకవర్గం అధ్యక్షులు జి. రవీంద్ర, మైలవరం మండల నాయకులు నాగన్న, నాగరాజు, జమ్మలమడుగు మండలం నాయకులు రవికుమార్, రాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

# లేవాక గ్రామంలో టిడిపి విస్తృత ప్రచారం : ఇంటింటికి మీ భవిష్యత్తుకు గ్యారెంటీ

**వల్లూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర టిడిపి కార్యాలయం ఆదేశాల మేరకు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు ఆదివారం సాయంత్రం వల్లూరు మండలం పరిధిలోని లేవాక గ్రామంలో మీ భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలతో వారు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వస్తే



ప్రజ లకు ఇచ్చిన మాట మేరకు హామీలన్నీ నెరవేరుస్తామన్నారు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగ భృతి తదితర వాటిని నెరవేర్చడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ బూతుఇంచార్జ్ రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, చిట్టిబాబు, సురేష్, రాజేష్, సుబ్బారెడ్డి, అబ్దుల్ రసూల్, శంకర్ రెడ్డి, బాలిరెడ్డి పాల్గొన్నారు..

# విజయవాడలో ఏపిటిఎఫ్ ధర్నాను జయప్రదం చేయండి

– రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ప్రభుత్వ టీచర్లకు సంబంధించిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఈనెల 15న విజయవాడ ధర్నా చౌక్ నందు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులతో ధర్నా చేయనున్నట్లు ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం పోరుమామిళ్లలోని ఏపీటీఎఫ్ జోనల్ కార్యాల యంలో జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జోనల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ టీచర్లకు రావలసిన ఆర్థికపరమైన బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. 149 నెలల కరువు బత్యం బకాయిలు చెల్లించాలని, 11వ పిఆర్సీ బకాయిలను వాయిదాల పద్ధతిలో కాకుండా ఒకేసారి చెల్లించాలని ,పిఎఫ్ ఋణాల పేమెంట్ లను, ఎపిజిఎల్ఐ పేమెంట్ లను, ఆర్జిత సెలవుల బకాయిలను చెల్లించడంలో సంవత్సరాల తరబడి జాప్యం చేస్తున్నారని దీనివల్ల ఉద్యోగ,ఉపాధ్యాయులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారన్నారు. సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. జిపియస్ విధానాన్ని ఉద్యోగులందరూ వ్యతిరేకిస్తు న్నారు. పాఠశాలల విలీనానికి సంబంది ంచినజీవో నెంబర్ 117నురద్దు చేయాలన్నారు.మున్సిపల్ ,మోడల్ స్కూల్స్ ,కస్తూరిబా పాఠశాలల సమస్య లను పరిష్కరించాలని ,అన్ని యాజమాన్యాలలో నెలవారీ పదోన్నతులను నిర్వహించాలని , ప్రతి నెలా ఒకటవ తేదిన వేతనాలు చెల్లించాలని, మధ్యంతర బృతి ప్రకటించాలని కోరుతు ధర్నా చేపడుతున్నామ న్నారు. ఇతర సంఘాలనుంచి కలసపాడు మండలానికి చెందినబా లఓబయ్య, ప్రభాకర్లు ఎపిటిఎఫ్సంఘంలోచేరడంశుభపరిణామన్నారు. ఎపిటిఎఫ్ సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్టకౌన్సిలర్లు ఖాదర్ భాష,గురయ్య,జిల్లా కార్యదర్సులు శ్రీనివాసరెడ్డి, రామ్ భూపాల్ రెడ్డి, సుబ్బయ్య, బాలజ్యోజి, గురయ్య, పోరుమావిళ్ల మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్సులు వెంకటరామిరెడ్డి,యాసిన్ , నాలుగు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన అంటే సకాలంలో జీతాలు చెల్లించకపోవడమా

–యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ నిలదీత

**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్:** సంక్షేమ పాలన అంటే ఉద్యోగ, ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడమా అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.ఉద్యోగ, ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారంబద్వేలులోవిలేకరులసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన జీతాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రహసనంగా మార్చి వేసిందని విమర్శించారు. ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పదే పదేప్రకటిస్తున్నరాష్ట్ర ప్రభుత్వం జీతాలు సక్రమంగాచెల్లించకపోవడంవిడ్డూరంగా ఉంద న్నారు. ఒకపక్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందని ప్రకటిస్తూనే మరో ప్రక్క జీతాలు చెల్లించకపోవడం ఏంటని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆలస్యమైనా సరే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నాము కదా అని రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర మాట్లాడటం తగదన్నారు. చేసిన పనికి ప్రతి నెలా ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు చెల్లించాలనే చట్టం ఉందని ఆర్థిక మంత్రికి తెలియదా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి నెలా ఉద్యోగులు జీతాల కోసం ప్రభుత్వాన్ని అడుక్కోవాల్సి రావడం దారుణమన్నారు. అప్పులు పుడితేనే ఉద్యోగులకు జీతాలు అనే పద్దతిలో పాలన సాగడం సరి కాదన్నారు. ఉద్యోగుల జీతభత్యాల కోసం పదేపదే అప్పులు చేస్తున్నామనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ప్రభుత్వం ఇలాంటి విధానాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. పదేపదే అప్పులు తెస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఆదాయాన్ని ఏమి చేస్తున్నదో సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి చూస్తే సంక్షేమ ప్రభుత్వంలో జీతాల సంక్షోభంలా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ ను వాడుకొని, ఉద్యోగుల అవసరాలకు చెల్లించడం లేదని విమర్శించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన పిఆర్సీ, డిఎ, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలను సంవత్సరాల కాలంగా చెల్లించడం లేదన్నారు. ఇప్పుడు జీతాలను కూడా సకాలంలో చెల్లించకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులను వేధిస్తున్నదని ఆరోపిం చారు. ప్రభుత్వం సకాలంలో



జీతాలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకులలో వ్యక్తిగత, గృహ రుణాలు పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులు డీఫాల్టర్స్ గా మారుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన బాట పట్టక తప్పదని ఆయన హెచ్చరించారు. ఉద్యోగులకు ఓపిఎస్ విధానాన్ని అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని పేర్కొన్న లోక్ సత్తా జయ ప్రకాష్ నారాయణ వ్యాఖ్యలను ఈ సందర్భంగా తీవ్రంగా తప్పుపట్టారు. కార్పొరేట్ సంస్థలకు, గుత్త పెట్టుబడిదారులకు వేల కోట్ల రుణాలను రద్దు చేసినప్పుడు ఏర్పడని ఆర్థిక సంక్షోభం ఉద్యోగులకు పెన్షన్ ఇస్తే ఎలా ఏర్పడుతుందో ఆయనే సమాధానం చెప్పాలన్నారు.

# నిఖా వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ నేతలు



**రాయచోటి , మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వతన్ నిసార్ కుమార్తె నూర్-ఏ-చెస్మి నిఖా వేడుకలు ఆదివారం పట్టణంలోని చిత్తూర్ రోడ్డు బైపాస్ వద్ద ఉన్న రాజధాని ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, జిల్లా మీడియా చైర్మెన్ నరేష్ లు పెళ్ళికొడుకుని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బంధుమిత్రులే కాకుండా పలువురు రాజకీయ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు చెప్పారు.

# కొండాపురం మండలంలో మోస్తరు వర్షం

**కొండాపురం మేజర్ న్యూస్ :** కొండాపురం మండలం వ్యాప్తంగా ఆదివారం వర్షం కురిసింది. మండల కేంద్రమైన కొండాపురం, సుగుమంచిపల్లి, తాళ్ల పొద్దుటూరు, ముచ్చుమర్రి, ఓబన్నపేట, చౌటిపల్లి, తదితర గ్రామాలతో పాటు మండలం వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులు గాలితో కూడిన వర్షం కురిసింది. కొండాపురం గ్రామంలో పలుచోట్ల వర్షానికి రోడ్లన్నీ బురదమయంఆయ్యాయి.

# మున్సిపల్ వర్కర్ పుల్లయ్య మృతికి ఏఐటియూసి నాయకులు ప్రగాఢ సానుభూతి




**మైదుకూరు మేజర్ న్యూస్** : మైదుకూరు మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ విభాగంలో పంప్ ఆపరేటర్ గా పనిచేస్తున్న భూమిరెడ్డి వన్నూరు గారి పుల్లయ్య గారి భౌతికాయాన్ని సందర్శించిన ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్, నాయకులు బీవీ శ్రీనివాసులు, బి పీరయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గవ్వల వెంకట సుబ్బయ్య, పి. వెంకట సుబ్బయ్య, అలీ, సతీష్, సాయి మోహన్, బండి రాజారావు, చొక్కాం శ్రీను, సాయి ప్రసాద్, ప్రతాప్, రాగి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్లయ్య గారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేసి పుల్లయ్య గారి కుటుంబానికి రావలసిన ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ తో పాటు ప్రభుత్వ రంగంలో రావలసిన అన్నింటిని వెంటనే పరిష్కరించాలని పుల్లయ్య గారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ కార్మికుడు మృతి

నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి

తెలిపినుమున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు పురపాలకలో పంపు ఆపరేటర్ కార్మికుడిగా పనిచేస్తున్న భూమి రెడ్డి వన్నూరు గారి పుల్లయ్య(52)ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. మున్సిపల్ చైర్మన్ మాచ నూరు చంద్ర, మాధవరాయ ఆలయ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు తోటి కార్మికులు పుల్లయ్య మృత దేహానికి నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



# అంగరంగ వైభవంగా అవధూత కొండయ్య స్వామి 42వ జన్మదిన వేడుకలు



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మునుపెన్నడు చూడని రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో తరలివచ్చిన స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అవధూత కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు నవంబర్ నెల ఆదివారం 05వ తేదీన ఘనంగా అంగరంగ వైభవంగా , మైదుకూరు మున్సిపాలిటీ ధరణి తిమ్మాయ పల్లె గ్రామం, పూసయ్య ఆశ్రమములో శ్రీ అవధూత కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు వేలమంది భక్త సమూహాల మధ్య ఘనంగ నిర్వహించడం జరిగింది. రంగురంగుల డేరాల విద్యుత్ దీపాల, కేరళ డప్పు చప్పుళ్ళు డీజే డ్రమ్స్ అనేకమంది వ్యాపారస్తులకు వ్యాపారం చేసుకో వడానికి అవకాశం కల్పిస్తూ పలు కార్యక్రమాల కు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆర్థికంగా ఆదాయాన్ని కల్పిస్తూ అందరూ బాగుండాలి అన్నదానం ద్వారా ఎంతోమంది పేదల ఆకలిని తీరుస్తూ స్వామి వారు ప్రతి ఏటా జన్మదిన వేడుకలతో పాటు ఊర్లో జరిగే పండుగ జాతర వేడుకలతో కొండయ్య స్వామి నిత్య అన్నదాతగా పేరుగాంచారు. కొండయ్య స్వామి 42 పుట్టినరోజు సందర్భంగా ఓం అవధూత కొండయ్య స్వామి జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి భక్తులకు స్వామి వారి చేతుల కేకు ఇవ్వడం జరిగింది. భక్తుల సమక్షంలో మూడు వేల కేజీల కేకును కట్ చేసిన కొండయ్య స్వామి స్వామివారి ఆశీస్సుల కోసం జోరుగా కురుస్తున్న వర్షాన్ని కాదని బారులు తీరిన భక్తులు జన్మదిన వేడుకల్లో పాల్గొని కొండయ్య స్వామి ఆశీస్సులు పొందిన మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, డీఎస్పీ వంశీధర్ గౌడ్ ప్రతి సంవత్సరం కంటే ఈసారి ఎక్కువ సంఖ్యలో భక్తులకు తండోప తండాలుగా వచ్చి స్వామివారి సేవలో మునుపటి కంటే ఎక్కువమంది పాల్గొనడం జరిగింది. కార్యక్రమాల్లో భాగంగా 5వ తేదీ రాత్రి 9 గంటలకు బొమ్మన ఫౌండేషన్ చైర్మన్ బొమ్మన సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జబర్దస్త్ అండ్ ఆర్కెస్ట్రా నిర్వహించడం జరిగింది. అలాగే సత్య హరిచంద్ర పూర్తి నాటకం చెక్కభజన కోలాటాలతో అలరించడం జరిగింది. ఎద్దుల పందాలు చెక్కభజన కార్యక్రమాలు గుండెత్తు పందెం అన్నదాన కార్యక్రమాలతో వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. వేల మందికి అవధూత కొండయ్య స్వామి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఒకవైపు వర్షం కురుస్తున్న స్వామివారి కృపలోని లీనమైన భక్తులు మైదుకూరు మున్సిపాలిటీ ధరణి తిమ్మాయ పల్లి లోనీ శ్రీ అవదుత కొండయ్య స్వామి వారి ఆశ్రమానికి వేలాది సంఖ్యలో చేరుకుంటున్న భక్తులు, పటిష్ట బందోబస్తూ ఏర్పాటు చేసిన మైదుకూరు పోలీసు శాఖ డి.ఎస్.పి, సిఐ,ఎస్ఐ, స్వామి వారి కార్యక్రమానికి అధిక సంఖ్యలో బందోబస్తును నిర్వహించడం జరిగింది. వివిధ సాంస్కృతిక కార్యక్రమలు, కోలాట, భజన, ఆర్కేస్ట్రా, బాణసంచారం వినోద కార్యక్రమలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న స్వామి వారి ముఖ్య శిస్యులు లక్షల సంఖ్యలో భక్తులుచేరుకొనిస్వామివారికృపలోపాత్రుల య్యారు. అన్నదానం నిర్వహణ చేపట్టారు స్వామి వారి ఆశీస్సులకోసంభక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు, జనాభాఏమాత్రం తగ్గకుండా వేల సంఖ్యలో భక్తులు చేరుకునే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు చేసిన నిర్వహణ కమిటీ సభ్యులు ప్రతి విషయంలో జాగ్రత్తలు తీసుకుని కార్యక్రమాన్ని నడిపిస్తున్నారు.

- మునుపెన్నడూ చూడని విధంగా అధిక సంఖ్యలో తరలివచ్చిన అవధూత కొండయ్య స్వామి భక్తులు
- నిత్య అన్నదానం, జబర్దస్త్, ఆర్కెస్ట్రా ,చెక్కభజన, కోలాటం, గయోపాఖ్యానం సత్య హరిచంద్ర నాటకం
- రాష్ట్రస్థాయిలో వృషభరాజముల బండలాగు పోటీలు ప్రత్యేక ఆకర్షణ
- రంగురంగుల విద్యుత్ దీపాలలో, బాణ సంచార శబ్దాలతో డప్పుల చప్పులతో అంబరానంటిన స్వామివారి జన్మదిన వేడుకలు
- స్వామి వారి ఆశీస్సుల కోసం జోరుగా కురుస్తున్న వర్షాన్ని కాదని బారులు తీరిన భక్తులు









# జరాఫీచెస్ పోటీలు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక గాంధీరోడ్డు లోని రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో రోటరీ క్లబ్ వారు ఆదివారం బాలలకు జరాఫీచెస్ పోటీలు నిర్వహించారు. పోటిలను క్లబ్ అధ్యక్షులు ఎస్.రామ్ ప్రసాద్ రెడ్డి, కార్యదర్శి జి.వెంకటేశ్వర రెడ్డి, కోశాధికారి టి.బాలసూర్యారావు, సభ్యులు ఎం.సూర్య నారాయణరెడ్డి, జి.రామకృష్ణారెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రాంభించారు.52 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు నవంబరు 14 బాలల దినోత్సవ సందర్బంగా సాయంత్రం 5 గంటలకు బహుమతులు ఇవ్వనున్నట్లు అధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.పోటీలు 6 రౌండ్లు జరుగగా,6 గేములు గెలిచిన గణేష్ విన్నర్ గా నిలువగా, 5 గేములు గెలిచిన ఈశ్వర్ రన్నర్ గా నిలిచాడు. పోటలను జిరాఫీ చెస్ అకాడమీ వారి సహకారంతో కోచ్ లు దస్తగిరి, నాగార్జునలు నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసైనికుడు యాసిన్ జన్మదిన వేడుకలు

– ముఖ్య అతిథిగా హాజరైన శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్ న్యూస్** : పట్టణంలోని బర్మా వీధిలో గల జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం జనసేన మైనార్టీ నాయకులు యాసిన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. జనసేన మైనార్టీ నాయకులు యాసీన్ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నారని కితాబునిచ్చారు. భవిష్యత్తులో ఆయన రాజకీయంగా మంచి స్థితిలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,మదనపల్లి జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్, జనసేన విద్యార్థి విభాగం అధ్యక్షుడు సుప్రీం హర్ష,ఉపాధ్యక్షుడు జనసేన సోను,జనసేన నాయకులు గణేష్,బాలాజీ,పవన్,శివ,పురుషోత్తం,వెంకటేష్,తదితరులు పాల్గొని యాసిన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# జార్జ్ క్లబ్‌లో కుంగుఫూ టోర్నమెంట్

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** ఈ నెల 26న స్థానిక టిబి రోడ్డు లోని జార్జ్ క్లబ్‌లోఆంధ్రప్రదేశ్‌రాష్ట్రజేకెడికుంగుఫూ,కరాటేడూటోర్నమెంట్ నిర్వహిస్తున్నామని జార్జ్ క్లబ్ ప్రెసిడెంట్ బాలగంగిరెడ్డి తెలిపారు. ఆదివారం ఈ విషయమై ఆయన జార్జ్ క్లబ్ సభ్యులతో కలిసి పోస్టర్లు ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ఇంచార్జ్, మాస్టర్ సుషీల్ మా ట్లాడుతూ ఉత్సాహవంతులైనక్రీడాకారులుఈటోర్నమెంట్‌లోపాల్గొని సద్విని యోగం చేసుకోవాలనిసూచించారు. జార్జ్ క్లబ్ ప్రెసిడెంట్ బాల గంగిరెడ్డి, సెక్రటరీగంగిరెడ్డి,డిప్యూటీడిఈఓరాజగోపాల్‌రెడ్డి,జార్జ్‌క్లబ్ మెంబర్ శివారెడ్డి, ప్రభుత్వపిఈటిరవికార్యక్రమానికిఅనుమతించడం ఆనందకరమన్నారు.



# మద్య నిషేధ వాగ్దానాన్ని విస్మరించిన జగన్ ప్రభుత్వం

రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్‌గా మారుస్తున్న జగన్ – మద్యం వల్లే మహిళలపై అఘాయిత్యాలు..

ఏపీ మహిళా సంఘం నగర సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ



**కడప సిటీ మేజర్ న్యూస్ :** అధికారంలోకి రాగానే మద్య నిషేధం వైపుగా దశల వారి మద్య నియంత్రణ చర్యలు చేపడతామని ఎన్నికల వాగ్దానం చేసిన జగన్మోహన్ రెడ్డి నేడు రాష్ట్రాన్ని మద్యాంధ్ర ప్రదేశ్ గా మారుస్తున్నారని సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ విమర్శించారు. ఆదివారం స్థానిక మృత్యుంజయకుంటలో గల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కడప నగర సమితి సమావేశం సంఘ నగర కార్యదర్శి వడ్ల భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ మద్య నిషేధం పై ముఖ్యమంత్రి మాట తప్పి మడమ తిప్పారన్నారు. విచ్చలవిడి మద్యం వల్ల నూటికి డెబ్బై శాతం కుటుంబా లు అనేక అనర్థాలకు గురవడంతోపాటు ఆర్థిక ఇబ్బందులు, కుటుంబంలో హింస, సమాజంలో నేర ప్రవృత్తి, రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యం, అకాల మరణాలు సంభవిస్తున్నాయన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల అధిక ధరల వల్ల సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సిఆర్వి ప్రసాదరావు, చేనేత సంఘం జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య మాట్లాడుతూ మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం కేటాయించిన రాజ్యాంగ హక్కులు మోడీ, జగన్ ప్రభుత్వంలో కాలరాయబడు తున్నాయని ఆరోపించారు. చట్టసభల్లో మహిళలకు కేటాయించిన 33 శాతం రిజర్వేషన్లను 2024 ఎన్నికల నుండే అమలు చేయాలన్నారు. ఈనెల 17 నుంచి 19 వ తేది వరకు నంద్యాలలో జరుగుతున్న ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘ నగర కార్యదర్శి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. నగరంలోని పాత రిమ్స్ లో గర్భిణీ మహిళల సౌకర్యార్థం ప్రసూతి ఆస్పత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి నగర కార్యదర్శి మద్దిలేటి, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు శివ నాగేంద్ర, రాపూరి మధు, ఏపీ మహిళా సమాఖ్య నగర సమితి సభ్యులు ధనలక్ష్మి, నిర్మలమ్మ, ఆచారమ్మ, ఉమాదేవి, భాగ్యమ్మ, వరలక్ష్మి, ప్రియా, పెంచలమ్మ, ఉమా,దేవి, జయలక్ష్మి, వెంకటమ్మ, కళ్యాణి, భూదేవి,సావిత్రి తదితర మహిళలు పాల్గొన్నారు.

